

ఉగ్రవాదానికి మతం లేదు, జాతీయత లేదు, మానవత్వం లేదు. ఈ దుర్మార్గానికి వ్యతిరేకంగా పోరాడేందుకు మనమందరం కలిసి రావాలి."

– డాక్టర్ మన్మోహన్ సింగ్

Truth of News

సూర్య వాస్తవం

http://www.suryavastavam.com

రాయలసీమ జిల్లాలు

శనివారం | 15 జూన్ 2024 | పేజీలు 8

## రవాణాశాఖ మంత్రిగా మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**కడప సూర్య వాస్తవం బ్యూరో** ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం కొలువుతీరిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ముఖ్య మంత్రి, మంత్రుల ప్రమాణ స్వీకారం కూడా చేశారు. తాజాగా రాష్ట్రంలో కొత్త మంత్రులకు ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయు డు శాఖలను కేటాయించారు. 24మందికి శాఖలు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సీనియర్లకు కీలక శాఖల బాధ్యతల్ని అప్పగించారు. కాగా ఉమ్మడి కడప జిల్లా రాయచోటి నుంచి నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డికి రవాణా, యువజన సర్వీసులు, క్రీడా శాఖను కేటాయించారు. మొదటిసారి ఎమ్మెల్యేగా గెలుపొంది మంత్రి పదవి దక్కించుకోవడంతో జిల్లా వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### అధికారం అనుభవించి అభివృద్ధి మరిచారు..

# కార్యకర్తలకు అండగా ఉంటాం

**-కడప ఎమ్మెల్యే ఆర్.మాధవిరెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీనివాసరెడ్డి**



**కడప సూర్య వాస్తవం బ్యూరో:** కడప మాజీ శాసనసభ్యులు ఎస్.బి అంజద్ బాషా అధికారం అనుభవించి కడప నగరాభివృద్ధిని మరిచారని, అధికారం ముసుగులో యథేచ్ఛగా అవినీతి, అక్రమాలు, భూకబ్జాలకు పాల్పడ్డారని కడప శాసనసభ్యురాలు ఆర్.మాధవిరెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. శుక్రవారం వారి నివాస గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నగరంలో రూ.2,300 కోట్లతో అభివృద్ధి జరిగిందని అంజద్ బాషా చెప్పడం హస్యాస్పదంగా ఉందని, దీనిపై బహిరంగ చర్చకు వస్తే నిజాలు తేలు తాయని ఆయన సవాల్ విసిరారు. నగరంలో డ్రైనేజీ, తాగునీటి సమస్య పరిష్కారానికి ఎటువంటి చొరవ చూపలేదని వారు తెలిపారు. తాము ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీల్లో భాగంగా నగరాభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. శాశ్వతంగా నీటి యెద్దడి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రవీంద్రనగర్ లోని షామీరియా దర్గా, లాకాలేజీ వద్ద బ్రిడ్జిల నిర్మాణం త్వరలోనే చేపడతామని వారు తెలిపారు. నగర, జిల్లా అభివృద్ధిపై ఎమ్మెల్యేల సహకారంతో ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తామన్నారు. వైసీపీ నాయకులతో అంటకాగిన అధికారులు జాగ్రత్తగా ఉండాలని, వారి మైకం నుంచి బయట పడాలని హితవు పలికారు. అదే దారిలో పయనిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మిగతా 2లో

## చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు



**కడప (సూర్య వాస్తవం):** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు వారి ఆదేశముల మేరకు పశువుల, జంతువుల సంరక్షణ చట్టాల అమలుకు కడప జిల్లాకు నోడల్ అధికారి నియామకం చేయడం జరిగింది.జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్, ఐపీఎస్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హై కోర్ట్ ఉత్తర్వులు ప్రకారం, ఆంధ్ర ప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్తా, చీఫ్ ఆఫీస్ జారీ చేసిన ఆదేశాల ప్రకారం, పశువులు, జంతువుల సంరక్షణ చట్టాల అమలు సక్రమంగా జరగడానికిగాను కడప దిశ పోలీస్ స్టేషన్ డీఎస్పీ రమాకాంత్‌ని కడప జిల్లా స్థాయి నోడల్ అధికారిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసినారు. జంతువుల అక్రమ రవాణా మరియు అక్రమ వధ విషయంలో ప్రజలకు ఏవిధమైన సమాచారముగాని, ఇబ్బంది గాని జరిగినట్లయితే ప్రత్యక్షంగా, ఫోన్ ద్వారా జిల్లా స్థాయి నోడల్ అధికారి అయిన కడప దిశ పోలీస్ స్టేషన్ డీఎస్పీరమాకాంత్‌ని ఆయన కార్యాలయంలో నేరుగా లేదా ఫోన్ నెంబర్ 9121100535 కు పిర్యాదు చేయగలరని, ఇదే విషయమై కడప ఆఫీస్ నందు రెవిన్యూ, పోలీస్, మునిసిపల్ మరియు పశు సంవర్ధక శాఖల అధికారులతో కూడిన పనిచేసేటట్లు ఏర్పాటు చేసినటువంటి ఫోన్ నెంబర్ 08562 294446 తెలియచేయగలరని, సదరు సమాచారం తెలిపినవారి వివరాలు గోప్యంగా వుంచబడును. జంతు హింస గురించి వ్యక్తులు ఎవరైనా పోలీస్, రెవిన్యూవారికీ సమాచారం మాత్రమే ఇవ్వవచ్చును. శాంతి భద్రతల సమస్య సృష్టించే వారి పైన కూడా చట్టపరమైన చర్యలు తీసుకొనబడును.సదరు జంతువుల అక్రమ రవాణా మరియు అక్రమ వధ విషయంలో నిభంధనలను ఉల్లఘించిన యడల చట్టప్రకారం శిక్షార్హులు అని కడప జిల్లా ఎస్పీ తెలియజేసారు.

## ప్రశాంత వాతావరణంలో బక్రీద్ జరుపుకోవాలి

**-జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్**



**అన్నమయ్య సూర్య వాస్తవం:** బక్రీద్ పండుగను మత సామరస్యంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని స్పందన హాల్ లో బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం మత పెద్దలు, వివిధ శాఖల అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... అన్నమయ్య జిల్లా మత సామరస్యానికి ప్రతీక అని, జూన్17వ తేదీ బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంతోషంగా జరుపుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే వార్తలపై అప్రమత్తంగా ఉండాలని, ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే పోలీస్, రెవెన్యూ అధికారులకు తెలియజేయాలన్నారు. రాయచోటి పట్టణంలో ఉన్న జంతు వధశాలల నందు నీటి సమస్య రాకుండా తగు ఏర్పాట్లు చేయాలన్నారు. జంతువధశాల నందు వచ్చే వేస్ట్ ను దూరంగా చేయాలని ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని 34 వ వార్డు నందు డ్రైనేజీ కాలువల్లో చెత్త పేరుకుపోయి డ్రైనేజీ నీరంతా రోడ్లపైకి వస్తోందని కాలువలలో మురికిని తొలగించి సమస్య పరిష్కరించాలని 34 వ వార్డు ముస్లిం మత పెద్దలు జాయింట్ కలెక్టర్ కు సూచించారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని జెసి మున్సిపల్ అధికారులకు తెలిపారు. రాయచోటి పట్టణంలో ముస్లిం సోదరులు ఎక్కువగా ఉన్నారని బక్రీదు పండుగను అన్ని మతాల వారు పరస్పరం సహకరించుకొని సోదర భావంతో పండుగను జరుపుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడ ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ డాక్టర్ రాజ్ కమల్, డిఆర్ఓ సత్యనారాయణ, ఆర్డిఓలు, మున్సిపల్ కమిషనర్ లు, ముస్లిం మత పెద్దలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేద్దాం ప్రాణాలను కాపాడుదాం



**కడప సూర్య వాస్తవం:** ప్రపంచ రక్తదాతల దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్మిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చెప్పలి పుల్లయ్య అధ్యక్షతన జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం శుక్రవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా చైర్మన్ తులసి రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఇంటికొకరు రక్తదానం చేయడం వల్ల రక్త కొరతతో పోయే ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చు అని పేర్కొన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. అన్ని దానాల్లో కన్నా రక్తదానం గొప్పదని ఆయన అన్నారు. ఇలా స్వచ్ఛందంగా రక్తదానం చేయడంలో పాల్గొన్న పార్టీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ కార్మిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రక్తదానం చేయడం జరిగింది. యువజన కాంగ్రెస్ ఆర్టిఐ విభాగం జిల్లా అధ్యక్షుడు మామిళ్ళ నరసింహులు, కార్మిక విభాగం కమలాపురం అధ్యక్షుడు అశోక్ రావు, జిల్లా కార్యదర్శి యశ్వంత్, యువ నాయకులు రషీద్ ఖాన్, సునీల్, వినయ్ కుమార్, శీను, మరికొందరు రక్తదానం చేయడం జరిగింది. కార్యక్రమంలో పార్టీ నాయకులు అఫ్జల్ ఖాన్, సలావుద్దీన్, రమణరెడ్డి, కులయప్ప, శ్యామలాదేవి, సుజాత రెడ్డి, కార్మిక నాయకులు అరుణ్ కుమార్, విక్కీ, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుశీల్ కుమార్, అమర్, ఉత్తన్న, రాజా, బాబు, పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్సార్ఐటీ, సిఈఎంఎస్ ల మధ్య ఎంఓయు



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** స్థానిక సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం కళాశాల, విశాఖపట్టణం లోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ మారిటైమ్ అండ్ షిప్ బిల్డింగ్ (సిఈఎంఎస్) ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ విషయమై కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి మాట్లాడుతూ ఈ ఒప్పందం వలన విద్యార్థులు మరియు అధ్యాపకులు ఇంటర్న్ షిప్ లు, సర్టిఫైడ్ కోర్సులు, స్వల్పకాలిక ప్రాజెక్టులు, వర్క్ షాప్ లు, ప్లేస్మెంట్ సహాయం, ఎఫ్.డి.పి.లు పరిశోధన మరియు, విద్యా కార్యక్రమాల ద్వారా, ప్రయోజనం పొందుతారని ప్రిన్సిపాల్ వివరించారు. ఈ ఒప్పంద కార్యక్రమంలో సిఈఎంఎస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సేతు మాధవన్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ గోపికృష్ణ శివమ్, కళాశాల ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, కార్యదర్శి వీరకళ్యాణ్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యకర్త మృతిపై టిడిపి దుష్ప్రచారం బాధాకరం

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** వైసీపీ కార్యకర్త సుబ్బారావు మృతిపై టిడిపి దుష్ప్రచారం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక వైఎంఆర్ కాలనీలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ టిడిపి నాయకులు తమపై గెలవడానికి అబద్ధాలనే నమ్ముకున్నారని, తమ కార్యకర్త మరణం తర్వాత కూడా అబద్ధాలతో పక్క దారి పట్టించేయత్నం చేస్తున్నారన్నారు. వారు ప్రస్తుతం అధికార పక్షమని గుర్తించాలన్నారు. రాష్ట్రంలో వైసీపీ ఓటమి, ప్రొద్దుటూరు లో తన ఓటమి జీర్ణించుకోలేకే జగన్ అభిమాని, తమ ఆప్తుడు, వైసీపీ కార్యకర్త సుబ్బారావు విజయవాడ కృష్ణా నదిలో దూకి ఆత్మహత్య చేసుకుని మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. సుబ్బారావు గతంలో తాను ఎమ్మెల్యే కాక మునుపు అప్పుగా ఇచ్చారని, అందులో తాను కొంత మొత్తం ఇవ్వాలని తాను మర్చిపోవడం వలనే ఆలస్యం జరిగిందని, ఆ సొమ్ము వారి కుటుంబానికి అందజేస్తామని, వైసీపీ పార్టీ తరపున వారి కుటుంబానికి అండగా వుంటామని స్పష్టం చేశారు. సుబ్బారావు అప్పుల విషయం కానీ, బాధపడే విషయం కానీ తమ దృష్టికి తెచ్చి వుంటే అతనికి ఈ పరిస్థితి వచ్చేది కాదన్నారు. అతను పంపిన లేఖలో తన అంత్యక్రియలకు మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రావాలని కోరారని, విషయాన్ని కడప ఎంపీ అవినాష్ రెడ్డి దృష్టికి, మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. వారి కుటుంబాన్ని పరామర్శించేందుకు ఆదివారం ఎంపీ అవినాష్ రెడ్డి విచ్చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, గరిశపాటి లక్ష్మీదేవి, భూమి రెడ్డి వంశీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పుత్తా గెలుపుతో మొక్కులు తీర్చుకున్న మాజీ అటవీ శాఖ డైరెక్టర్

**చెన్నూరు సూర్య వాస్తవం:** కమలాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పుత్త కృష్ణ చైతన్య రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా మండలం లోని రామనపల్లె కు చెందిన మాజీ అటవీ శాఖ డైరెక్టర్ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో టిడిపి నాయకుల తో కలసి శుక్రవారం స్థానిక గ్రామ దేవత శ్రీ సీతాలమ్మ తల్లి, శ్రీ చౌడేశ్వరిదేవి దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి 101 టెంకాయలు కొట్టడం జరిగింది, ఈ సందర్భంగా ఆమె టిడిపి నాయకుల కలసి మాట్లాడుతూ, ఎన్నికలకు ముందు టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు గురించి ప్రజలందరికీ తెలియజేయడంతో, వారందరూ నారా చంద్రబాబు నాయుడు నమ్మి టిడిపి కి పట్టదు కట్టడం జరిగిందన్నారు, అదేవిధంగా కమలాపురం నియోజకవర్గం లో పుత్త కృష్ణ చైతన్య రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుపొందడం జరిగిందని వారు తెలియజేశారు, రాష్ట్ర భవిష్యత్తు చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని అందుకే జనసేన, బిజెపి, టిడిపి కూటమిని ప్రజలు విశ్వసించారు కాబట్టే ఇంతటి అపారమైన మెజారిటీ ఇవ్వడం జరిగిందన్నారు, అనుభవజ్ఞులు, అపార పరిజ్ఞానం కలిగిన నాయకుడు చంద్రబాబు నాయుడు కాబట్టి ఆయన నేతృత్వంలో, అటు పోలవరం కానీ, ఇటు రాజధాని కానీ అన్ని విధాల రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పరిపాలన కొనసాగించడం జరుగుతుందని ఆమె తెలియజేశారు, భవిష్యత్తులో పుత్త కృష్ణ చైతన్య రెడ్డి, మరిన్ని పదవులు సాధించి కమలాపురం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు, టిడిపి మండల క్లస్టర్ ఇంచార్జి తాడిగొట్ల వెంకటసుబ్బారెడ్డి( బుజ్జన్న), శివారెడ్డి, రామన మోహన్ రెడ్డి, దేవి రెడ్డి మాధవ రెడ్డి, ముండ్ల నరసింహారెడ్డి,పుత్తా మహేంద్ర రెడ్డి, ఎల్లారెడ్డి, తాడిగొట్ల సుబ్బారెడ్డి, బీసీ నాయకులు వేల్పుల సుబ్రహ్మణ్యం, మురళి, ఉప్పు నాగేంద్ర, భవాని ఆచారి, పోలిశెట్టి శివరామకృష్ణ, స్సీ నాయకులు నరసింహ,చిట్టి బాబు మహిళలు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేంపల్లి సిఐ పై చర్యలు తీసుకోవాలి

### -ఎస్పీకి ఫిర్యాదు చేసిన టిడిపి నాయకుడు భూమిరెడ్డి సాయి



**వేంపల్లి సూర్య వాస్తవం:** పులివెందుల నియోజకవర్గం, వేంపల్లి మండలం సీఐచాంద్ భాషా చేస్తున్న అరాచకాలపై కడప జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ను టిడిపి నాయకుడు భూమిరెడ్డిసాయి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారంకలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగావేంపల్లి మండలం సీఐ చాంద్ భాషా చట్టానికి వ్యతిరేకంగా పనిచేస్తూ, తెలుగుదేశం పార్టీ నాయకులు పై , కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నాడని, తెలుగుదేశం పార్టీ నాయకులు అమ్మి రెడ్డి కృష్ణారెడ్డి ని అనేక విధాలుగా వేధించి, అతనిపై అక్రమంగా రౌడీ షీట్ కేసులు పెట్టి వేధిస్తున్నాడని ఆయనకు తెలిపారు. అలాగే సీఐ చేసిన అవినీతి అక్రమాలపై విచారణ జరిపి అతనిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని కడప జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ నుకోరడం జరిగింది అని ఆయన తెలిపారు.

## కడప పేరు పునరుద్ధరించాలి

**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** వైయస్సార్ జిల్లా పేరును వైయస్సార్ కడప జిల్లాగా మార్చాలని జిల్లా రచయితల సంఘం ప్రధానకార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం కోరారు. కడప అన్న పేరు ఎంతో ప్రచారంలో ఉన్నదని వెంకటేశ్వరునికి తొలిగడపగా తిరిగి ప్రసిద్ధి పొందిందని కావున ఆ పేరును పునరుద్ధరించాలని కోరారు. 2022లో జిల్లా పునరుద్ధరణ సమయంలో ఈ పేరును మార్చాలని ప్రజల భావాలకు విరుద్ధంగా గతప్రభుత్వ మార్చిందని అన్నారు. తెలుగు శాసనం ఈ జిల్లాలోని దొరికిందని, ఎందరో ప్రాచీన కవులైన వేమన, బద్దెన, అన్నమయ్య, వీరబ్రహ్మేంద్రస్వామి అష్టదిగ్గజ కవులలో ప్రసిద్ధులైన పెద్దన రామరాజభూషణుడు ఇంకా ఎందరో కవులు ఈ జిల్లాలో జీవించి ఈ జిల్లా ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేశారని,ఇప్పటికీ ప్రజలు కడప పేరునే ఉపయోగిస్తున్నారని, కావున ప్రభుత్వం వెంటనే జిల్లా పేరును మార్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఓబుళాపురంలో దస్తగిరి స్వామి వార్షికోత్సవం



**కాశి నాయన సూర్య వాస్తవం:** శ్రీ అవధూత కాశి నాయనఅండలం ఓబుళాపురం గ్రామంలో శ్రీ దస్తగిరి స్వామి వారి వార్షి కోత్సవంగ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. స్వాములవారి దర్గా నుండి గ్రామ వీధుల్లో జెండా ఊరేగింపు జరిపారు. గ్రామంలోని మహిళలు కోలాటంలో పాల్గొని భక్తులకు కాలక్షేపం కల్పించారు. దర్గా సన్నిధిలో ఉత్సవకార్యక్రమాల్లో, భోజన వసతి కొరకు పిట్టిగుంట గ్రామానికి చెందిన కీర్తి శేషులుబుసిరెడ్డి సుబ్బారెడ్డి జ్ఞాప కార్థం వీరి కుమారుడు వెంకట సుబ్బారెడ్డి వంట పాత్రలు విరాళంగా అందజేశారు. ఓబుళాపురం గ్రామానికి చెందిన ముమ్మిడి రెడ్డి వెంకట కృష్ణా రెడ్డి, నారాయణరెడ్డి, నాగేంద్ర రెడ్డి, సర్పంచ్ జయమ్మ కారుమంచి కాసింపీరా తదితర గ్రామ పెద్దలు నిర్వహణ ఖర్చు భరించి ఈ ఉత్సవమునకు,సహకరించారు..

## ఎట్టకేలకు పోస్ట్ ఆఫీస్ నిర్మాణ పనులు ప్రారంభం

**పులివెందుల సూర్య వాస్తవం:** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పార్నపల్లి రోడ్డులో రాజారెడ్డి కాలనీ వద్ద నూతన పోస్ట్ ఆఫీస్ నిర్మాణ పనులు ప్రారంభం అయినట్లు కాంట్రాక్టర్లు పేర్కొన్నారు. వివరాలకు వెళితే గత రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో పోస్ట్ ఆఫీస్ కోసం స్థలాన్ని కేటాయించడం జరిగిందని, గత కొంతకాలంగా పోస్ట్ ఆఫీస్ నిర్మాణ పనులు నోచుకోకపోగా, ప్రస్తుతం పోస్ట్ ఆఫీస్ నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని, ఈ నిర్మాణానికి ఒక కోటి పది లక్షలు రూపాయలతో నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని, వాటికి సంబంధించి నిర్మాణంలో చేపట్టడం జరుగుతుందని 13 నెలల కాల వ్యవధిలో పూర్తి చేసి వినియోగదారులకు అందుబాటులోకి తీసుకొస్తారని కాంట్రాక్టర్లు వివరణ తెలిపారు.

## ఆధార్ ఉచిత అప్డేట్ గడువు పెంపు

**పూతలపట్టు (సూర్య, వాస్తవం):** ఆధార్ కార్డును ఉచితంగా అప్డేట్ చేసుకునే అవకాశం కేంద్ర ప్రభుత్వం మరోసారి కల్పించింది. గతంలో నిర్ణయించిన గడువు నిన్నటితో ముగియగా, ఆ గడువును 2024 సెప్టెంబర్ 14వ తేదీ వరకు పొడిగించారు. దీని కొరకు యూఐడీఏఐ వెబ్సైట్ ను సందర్శించి ఆధార్ ,క్యాప్చా ,ఓటీపీ తో లాగిన్ అవ్వాలి. దీనికి అవసరమైన డాక్యుమెంట్ సమర్పించాలి. ఇంకను అప్డేట్ చేసుకోని వారు ఆధార్ కార్డు అప్డేట్ చేసుకోవాలి. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలకు ఇది చాలా ముఖ్యమైనది.

## కార్యకర్తలకు అండగా ఉంటాం

(మొదటి పేజీ తరువాయి)గత ఐదేళ్ల వైసీపీ పాలనలో మాజీ శాసనసభ్యుని అవినీతికి సహకరించిన అధికారులందరూ మారాలని తెలిపారు. అభివృద్ధి నిరోధకులుగా మారితే క్షమించే పరిస్థితి ఉండదన్నారు. అవినీతికి తావులేని విధంగా, ప్రభుత్వ ప్రాధాన్యాలపై పని చేయాలన్నారు. నాడు జగన్మోహన్ రెడ్డి కులగణన పేరుతో కులాల మధ్య, మతాల మధ్య వైషమ్యాలు సృష్టిస్తే నేడు చంద్రబాబు నైపుణ్య గణనపై నాలుగో సంతకం చేయడం అభినందనీయమన్నారు. ఎన్నికల్లో ఇచ్చి హామీల్లో భాగంగా వరుసగా మెగా డిఎస్సీ, ల్యాండ్ టైటలింగ్ యాక్ట్, పెన్షన్లు రూ.4 వేలకు పెంపు, నైపుణ్యగణన, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ కోసం సంతకాలు చేయడం పట్ల రాష్ట్ర ప్రజలందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. పార్టీలో ఉంటూ పార్టీకే వెన్నుపోటు పొడిచిన నాయకులపై అధిష్ఠానం చర్యలు తీసుకుంటుందని వారు తెలిపారు. గత 9నెలల పాటు తమతో ప్రయాణించి తెలుగుదేశం పార్టీ విజయానికి కారకులైన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని అన్నారు. విజయంలో కీలక పాత్ర పోషించిన కార్యకర్తలకు అండగా ఉంటామన్నారు. గత ప్రభుత్వంలో టిడ్కో ఇళ్ల లబ్దిదారులను ఎంపిక చేసి వారికి గృహాలు మంజూరు చేయకుండా వైసీపీ ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేసిందని త్వరలో తాము టిడ్కో ఇళ్లను కూడా అందజేస్తామన్నారు. టీడీపీలోకి వచ్చేందుకు చాలా మంది కార్పోరేటర్లు తహతహలాడుతున్నారని అటువంటి వారు తమకు అవసరం లేదన్నారు. వైసీపీ లోనే ఉంటూ తమ విజయానికి కొంత పెద్ద నాయకులు కృషి చేశారని వారికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు గోవర్ధన్ రెడ్డి, హరిప్రసాద్, జిలానీబాషా, పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయం



**ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం):** రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయమని ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారని, గత ప్రభుత్వం కక్షపూరిత చర్యలు చేసిందని, తమ ప్రభుత్వం అలాంటి పనులు చేయదని స్పష్టం చేశారు. కూటమి కలయిక వలన రాష్ట్రంలో ప్రభంజనం సృష్టించామన్నారు. ఆంధ్రప్రదేశ్ లో అత్యంత మెజారిటీ టీడీపీ గెలుపొందిందని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టగానే మేనిఫెస్టోలో ఐదు అంశాలపై సంతకం చేశారని, సూపర్ సిక్స్ పథకాలపై మొదటి క్యాబినెట్ మీటింగ్ లో నిర్ణయం తీసుకుంటారని వివరించారు. 2029 కి వైసీపీ పార్టీ ఉండదని, ఇప్పటికే కాంగ్రెస్ లో విలీనం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. గత ముఖ్యమంత్రి కేవలం నవరాత్నాలు తప్పా మరే అభివృద్ధి చేయలేదన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడమే ముఖ్యమంత్రి ధ్యేయమన్నారు. ప్రభుత్వ ఇళ్ల నిర్మాణం పై త్వరలోనే ప్రభుత్వం నిర్ణయంత తీసుకుంటుందని, పెండింగ్ బిల్లులపై అన్ని శాఖలతో సమన్వయం చేసి బిల్లుల విడుదలకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, తెదేపా పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు కామిశెట్టి బాబు చౌడం వెంకటకొండయ్య కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## ప్రపంచ పొగకు వ్యతిరేక దినోత్సవ వారోత్సవ కార్యక్రమాలు



**పులివెందుల రూరల్ సూర్య వాస్తవం:** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ వారోత్సవాలలో బాగాంగా పులివెందుల ఏరియా ఆసుపత్రిలో జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సుమలత మాట్లాడుతూ పొగాకు వాడకం వలన గుండె జబ్బులు, ఊపిరితితులు పడవడం, పక్షవాతం అలాగే నోటి కాన్సర్ మొదలగు వ్యాధులు వస్తాయని తెలియజేసారు పొగాకు వినియోగాన్ని వ్యతిరేకంగా ప్రతిజ్ఞ మరియు నినాదాలు ఇవ్వడం జరిగింది ఈ సమావేశం లో ఫోగాకు పరిశ్రమలు జోక్యం నుండి పిల్లలను రక్షించాలి అని పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా వ్యూహాత్మక కార్యచరణను ప్రకటించారు అలాగే ఆసుపత్రి ప్రాంగణంలో ఎవరు పబ్లిక్ స్మోకింగ్ చేయకూడదు అలా చేసిన వారిని కఠినంగా శిక్షించాలి. ఇందులో భాగంగా ప్రతి విద్యా సంస్థను పొగాకు రహిత విద్యాసంస్థల ప్రకటించడం మరియు గ్రామాలలో పొగాకు వినియోగాన్ని రూపుమాపే దిశగా పలు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం సిగరెట్ మరియు పొగాకు ఉత్పత్తుల చట్టం-2003 కఠినంగా అమలు పరచడం కోసం తీసుకోవాల్సిన చర్యలు గూర్చి వివరించారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది అలాగే డి ఎస్ ఆర్ సి కౌన్సిలర్ బాధల్ వల్లి అలాగే ఐ సి టి సి కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య అలాగే కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ మేనేజర్ వల్లి అకౌంటెంట్ నాగిని బాషా శాంతి, పుష్పరాజు భాగ్య లక్ష్మి ఏ ఎన్ ఎం అనురాధ ఆసుపత్రి సిబ్బంది మొదలైనవారు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం

**లింగాల సూర్య వాస్తవం న్యూస్:** లింగాల మండలం ఇప్పట్ల గ్రామ సమీపంలో ఉన్న లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో బొజ్జా మధుసూదన్ రెడ్డి ఆరవ వర్ధంతి సందర్భంగా ఆయన సోదరుడు బొజ్జా మల్లికార్జున రెడ్డి, బొజ్జా పద్మావతమ్మ కుటుంబ సభ్యులు వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ తన సోదరుడి వర్ధంతి సందర్భంగా ప్రతి ఏటా ఏదో ఒక సేవా కార్యక్రమం చేపడుతూ వస్తున్నామని అందులో భాగంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో బుజ్జా మనీష్ కుమార్ రెడ్డి, బొజ్జా మోక్షిత్ కుమార్ రెడ్డి, బొజ్జా వినీష్ కుమార్ రెడ్డి తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## పిఈఎస్‌లో ప్రపంచ రక్తదాతల దినోత్సవం

**కుప్పం, సూర్య వాస్తవం:** కుప్పంలోని పీఈఎస్ వైద్య కళాశాలలో శుక్రవారం ప్రపంచ రక్తదాతల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఏటా జూన్ 14 న ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని పి ఈ ఎస్ వైద్య కళాశాలలో నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా ప్రాణాలను రక్షించే రక్తదాతలకు ధన్యవాదాలు!" అనే నినాదంతో జరుపుకుంటునట్లు పిఈఎస్ మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్య మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా కుప్పం అగస్త్య ఫౌండేషన్‌లో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని పిఈఎస్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రమణ్య, అగస్త్య క్యాంపస్ హెడ్ సురేష్, ప్రొఫెసర్, హెచ్ ఒడి పాథాలజీ డాక్టర్ ఏ.ఎస్ రామస్వామి, పాథాలజీ ప్రొఫెసర్ డాక్టర్ బిఎన్ కుమార్ గురు, బ్లడ్ సెంటర్ ఇన్‌ఛార్జ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శరణ్య శంకర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఈఎస్ మెడికల్ కళాశాల సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్య స్వచ్ఛంద రక్తదానం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు. ఈ రక్తదాన సేవలో నిస్వార్థంగా పాల్గొన్నందుకు ఆయన దాతలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 35 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు ఆయన అన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో వక్తృత్వ పోటీలు, వ్యాసరచన పోటీలు, పోస్టర్ ప్రజెంటేషన్, గ్రూప్ డ్యాన్స్



మరియు షార్ట్ వీడియో పోటీలతో పాటు పలు పోటీలు నిర్వహించారు. పిఈఎస్ మెడికల్ కళాశాల అండర్ గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు, కాలేజ్ ఆఫ్ నర్సింగ్, పిఈఎస్ఇన్స్టిట్యూట్ ఆఫ్ పారామెడికల్ మరియు అలైడ్ హెల్త్ సైన్సెస్ కోర్సుల విద్యార్థులు ఈ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. పిఈఎస్ వైద్య కళాశాల డీన్, ప్రిన్సిపాల్ డాక్టర్ హెచ్ఆర్ కృష్ణారావు బహుమతులను అందజేసి చురుగ్గా పాల్గొన్న విద్యార్థులను అభినందించారు. స్వచ్ఛంద దాతలందరి మంచి మనసును ఆయన అభినందించారు, పిఈఎస్ మెడికల్ కళాశాలలోని రక్త కేంద్రంలో రక్త యూనిట్లు తగినంత నిల్వలను కలిగి ఉందని, అవసర సమయంలో గ్రామీణ ప్రజలకు సేవలను అందించగలుగుతోందని ఆయన అన్నారు .కార్యక్రమంలో పాథాలజీ విభాగం అధ్యాపకులు డాక్టర్ జయశ్రీ పవార్, డాక్టర్ విద్య, డాక్టర్ కుమార్‌గురు, డాక్టర్ శోభిత, డాక్టర్ శరణ్య శంకర్, డాక్టర్ వీణ, డాక్టర్ మోనీష్ రామ్, డాక్టర్ అర్చన తదితరులు పాల్గొన్నారు.

# నేడు కోదండరామస్వామి భూములు కౌలుకు వేలం పాట..!

### -సీఈఓ ఎన్. శ్రీపని సుజయశీల

**దువ్వూరు, సూర్య వాస్తవం:** మండల కేంద్రమైన దువ్వూరు సమీపంలోని పాత దువ్వూరులో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవాలయయం కు సంబంధించిన భూములను కౌలుకు శనివారం వేలంపాట నిర్వహిస్తున్నట్లు కోదండరామ స్వామి దేవస్థానం సీఈఓ ఎన్ .శ్రీపణి. సుజయశీల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు కౌలు వేలం పాటలు పాల్గొనదలచిన వారు వెయ్యి రూపాయలు దారావత్తు చెల్లించాలన్నారు. దేవస్థానమయంకు పాత బకాయిలు ఉన్నవారు వేలంపాటలో పాల్గొనరాదన్నారు. పాట ముగిసిన వెంటనే హెచ్చు పాట దారుని దారావత్తు, తప్ప మిగిలిన వారి ధరావత్తులు వాపసు చేయబడునని తెలిపారు. హెచ్చు వేలం పాటుదారుడు ప్రతి సంవత్సరం మునుగుత్త చెల్లించి భూమిలో ప్రవేశించవలెనని సీఈఓ తెలిపారు. అట్లు చెల్లించని ఎడల సదరు భూమిని తిరిగి వేలంపాట వేయబడును అని తెలిపారు. భూముల వివరాలు. 1083/ఏ సర్వే నంబర్లు 0.90 సెంట్లు దువ్వూరు పొలం, 1083/బి సర్వే నంబర్లు 0.90 సెంట్లు దువ్వూరు పొలం, 1083/బి సర్వే నంబర్లు 2.87 సెంట్లు దువ్వూరు పొలం, 1083/ఏ సర్వే నెంబర్లు 1.22 సెంట్లు దువ్వూరు పొలం, 1083/ఏ సర్వే నంబర్లు 1.22 సెంట్లు దువ్వూరు పొలంలో, 1083/బి సర్వే నెంబర్లు 0.90 సెంట్లు దువ్వూరు పొలంలో, 1083 /బి సర్వే నెంబర్లు 0.90 సెంట్లు దువ్వూరు పొలంలో, 1070/1 సర్వే నెంబర్లు 1.00 ఎకరా దువ్వూరు పొలం, 849 సర్వే నంబర్లు 0.84 సెంట్లు మూడిండ్లపల్లె పొలంలో, 862 సర్వే నెంబర్లు 0.32 సెంట్లు మూడిండ్లపల్లె పొలం, 792 సర్వే నెంబర్లు 1.56 సెంట్లు మూడిండ్ల పల్లె పొలం నందు గల భూములను దేవస్థానం తరపున వేలంపాట నేడు అనగా శనివారం ఉదయం 1030 నిమిషాలకు వేయబడునని సీఈవో తెలిపారు కావున పాల్గొని రైతులు దేవస్థానం సీఈవో అడిగి విషయాలు తెలుసుకోవచ్చును అన్నారు.

# ఆంధ్ర రాష్టంలో మొదలైన ప్రజా రంజక సంక్షేమ పాలన: ఫరూక్ షిబ్లీ

**సూర్య వాస్తవం ప్రత్యేక ప్రతినిధి :** "నారా చంద్రబాబు నాయుడు అనే నేను" అని ప్రమాణస్వీకారంతో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఇచ్చిన మాటకు అనుగుణంగా తన తొలి సంతకం మెగా డీఎస్సీ పై చేస్తూ 16347 భర్తీ చేసేందుకు సిద్ధమయ్యారు. మాట తప్పను మనమతిప్పను అని ప్రగల్భాలు పలికే నాయకులను చూసాము. కానీ ఇచ్చిన మాటకు కట్టుబడి తూచా తప్పక పాటించే నాయకుడు చంద్రబాబు అని మరొక్కసారి నిరూపించుకున్నారు. ఇంతకు మునుపు మూడు సార్లు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గానీ ఇప్పుడు నాలుగవసారి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన వెంటనే మెగా డీఎస్సీ పై సంతకం చేయడంతో 2,32,179 మందికి డీఎస్సీ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత చంద్రబాబుకు మాత్రమే దక్కుతుంది. మన ఆస్తి పత్రాల పైన అధికారాన్ని కోల్పోయిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి తన బొమ్మను వేసుకుంటూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకురావడంతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన సంగతి మనకు తెలిసినదే. తాము అధికారంలోకి వస్తే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేస్తామని ప్రకటించిన చంద్రబాబు అధికారం చేపట్టిన వెంటనే ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ తన రెండవ సంతకాన్ని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు పై చేసారు. తన మూడవ సంతకాని 4 వేల రూపాయల పెన్షన్ పై చేసిన విధానం సువర్ణ అక్షరాలతో లిఖించదగినది. అన్ని దానాలలో అన్నదానం గొప్పదని ప్రతి మతం చెబుతుంది. నామ మాత్రపు ఐదు రూపాయలకే ఈ అన్నదాన కార్యక్రమాన్ని అన్న క్యాంటీన్ల ద్వారా గతంలో అధికారంలో ఉన్నప్పుడే పేద వాడి కోసం నిర్వహించగా ఆ తదనంతరం 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ప్రభుత్వం ఉదేసపూర్వకంగా దీనిని అర్ధంతరంగా నిలిపివేయడం జరిగింది. ప్రతి పేదవాడికి కడుపునిండా అన్నం 5 రూపాయలకే అందించాలనే సద్దేశంతో తిరిగి మరల అన్న క్యాంటీన్ల పునః ప్రారంభం పై నాలుగో సంతకాన్ని చేసారు. ఈ అంశాలన్నీ ఒక ఎత్తైతే.. జగనన్న విద్యా దీవెన పేరుతో ప్రారంభించిన పథకంలో భాగంగా 848 కోట రూపాయల ఖర్చుచేస్తూ ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు అందించే పుస్తకాలపై, బ్యాగులపై, బెల్టులపై జగన్ రెడ్డి బొమ్మను వేసిన సంగతి మనకు తెలిసినదే. అయితే మరో రెండు మూడు రోజుల్లో పాఠశాలలు తిరిగి ప్రారంభం కాబోతున్న సందర్భంలో 848 కోట్ల రూపాయల మెటీరియల్ (పుస్తకాలు, బ్యాగులు, బెల్టులు...) పై జగన్ బొమ్మతో ఉన్న సరే.. ఎటువంటి భేషజాలకు పోకుండా ప్రజాధనం వృధా కాకూడదని ఉద్దేశంతో జగన్ బొమ్మ ఉన్న ఎటువంటి ఇబ్బంది లేదని ప్రజాధనం మాత్రం వృధా కాకూడదని జగన్ బొమ్మ ఉన్న అవే పుస్తకాలను, బ్యాగులను, తదితర మెటీరియల్ ను అందించాలని చెప్పడం చంద్రబాబు గారి మనస్తత్వానికి అద్దం పడుతుంది. గతంలో అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం కక్షపూరితంగా ప్రజాధనంతో కట్టిన ప్రజావేదికను కూల్చితే.. తిరిగి అధికారం చేపట్టిన చంద్రబాబు పాత్రలు ప్రజాధనం వృధా కాకూడదని జగన్ బొమ్మ ఉన్న మెటీరియల్ ను నష్టపరచకుండా విద్యార్థులకు అందించడం ఒక గొప్ప నాయకుడి లక్షణం మరియు ప్రజాస్వామ్యం పట్ల ఆయనకున్న గౌరవం, ఆయన చిత్తశుద్ధికి నిదర్శనం. ఇలా మొదలుపెట్టిన పరిపాలనా తీరు రాష్ట్రానికి సుభ సూచకం, ఇది రాష్ట్రానికి మంచి శకునాలు. ఇంతటి మంచి మనసు గల నాయకుడు చంద్రబాబుకు 5 కోట్ల మంది ఆంధ్రులు తమ ప్రార్థనలను తమ దీవెనలను అందించవలసిందిగా కోరుకుంటున్నాను.

**మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు**
**మొహమ్మద్ ఫారూఖ్ షిబ్లి**




పులివెందుల, వైజాగ్, అనంతపురం, హిందూపురం పట్టణాల్లో
నిర్మిస్తున్న జగనన్న గృహాలకు, మా బ్రిక్స్ సరఫరా చేస్తున్నాము.
మరియు పులివెందుల మెడికల్ కళాశాల భవనాల నిర్మాణానికి
మా బ్రిక్స్(ఆర్‌బిఐ) ను సరఫరా చేస్తున్నాము.
గన్నవరం, రేణిగుంట ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి,
మరియు కడప ఎయిర్‌పోర్టు పార్కింగ్ టైల్స్‌కు సరఫరా చేశామని
తెలుపుటకు సంతోషిస్తున్నాము.
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అధునాత సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన
మిన్నరీతో మా వద్ద రోజుకు 50 వేల నుండి లక్ష బ్రిక్స్
ఉత్పత్తి అవుతున్నాయి. బ్రిక్స్ కావాల్సిన వారు
ఈ క్రింది నెంబర్ల సంప్రదించండి.
సెల్ : 7672042522, 8500425222,
8500425111 .
Interlocking Pavers
Concrete Bricks
Interlocki Block
ఇట్లు మీ....
మొగల్ ఇర్షాద్ బేగ్
కదిరి
సెల్ : 76720 42522, 85004 25222,
85004 25111
RBI
BRICKS
RELIABLE BRICK INDUSTRIES

# ప్రతి రక్తదాత ఒక నిజమైన హీరో

- ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలి - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్






**అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం,) :** ప్రపంచ రక్త దాతల దినోత్సవం పురస్కరించుకొని అనంతపురం జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నగరంలోని ఓల్డ్ టౌన్ లో ఉన్న రెడ్ క్రాస్ సొసైటీ ఆఫీస్ లో శుక్రవారం రక్తదాన శిబిరాల నిర్వాహకులకు అభినందన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెడ్ క్రాస్ సొసైటీ అనంతపురం బ్రాంచ్ ప్రెసిడెంట్ మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్, నగరపాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, రెడ్ క్రాస్ సొసైటీ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ మెంబర్ కాపు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్ పర్సన్ కాపు భారతి సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సప్తగిరి క్యాంపర్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో రెడ్ క్రాస్ సొసైటీ ఆవరణలో ఏర్పాటుచేసిన శుద్ధజల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలని, రక్తదానం చేసిన ప్రతి ఒక్కరూ హీరోలే అని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ తమ వంతుగా రక్తదానానికి ముందుకు వచ్చి రక్తదానం చేయాలన్నారు. అలాగే భవిష్యత్తులో కూడా రక్తదానం శిబిరాలు నిర్వహించి ఎక్కువ మొత్తంలో రక్తం అందించి ప్రాణాపాయంలో ఉన్నటువంటి వాళ్ళకి సకాలంలో రక్తం అందించి ప్రాణాలు కాపాడాలన్నారు. ముఖ్యంగా మహిళలు ప్రసవం సమయంలో రక్తం అందక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు, అలాంటి సమయంలో రక్తం అందించి తల్లి, బిడ్డ యొక్క ప్రాణాలను కాపాడాలని పేర్కొన్నారు. అలాగే రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని సీజనల్ వ్యాధుల దృష్ట్యా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను ఎదుర్కోవడానికి అందరూ సంసిద్ధంగా ఉండాలన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్ మాట్లాడుతూ రక్తదానం యొక్క ఆవశ్యకత వివరించి 2024 ప్రపంచ బ్లడ్ డోనర్స్ డే యొక్క ప్రధాన అంశం యొక్క అంశం థాంక్యూ బ్లడ్ డోనర్స్ అని తెలియజేశారు. రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కాపు భారతి మాట్లాడుతూ మీరు దానం చేసే ఒక యూనిట్ రక్తం ద్వారా ముగ్గురు నిండు ప్రాణాలను కాపాడవచ్చన్నారు. రక్తం దానం చేయడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారన్నారు .ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ సంస్థకు తమ వంతుగా సేవలు అందించిన సప్తగిరి కాంపర్ వైస్ ప్రెసిడెంట్ హనీఫ్ ని, జిల్లా వైద్యాధికారి డా.ఈ.బి.దేవి మరియు డి.సి.హెచ్.ఎస్. డా.పాల్ రవికుమార్, డిఎల్ఏటీఓ అనుపమ జేమ్స్ ని, ఆలంబన జనార్ధన్ ని జిల్లా కలెక్టర్ సన్మానించడం జరిగింది. అలాగే గత సంవత్సరం కాలంలో రెడ్ క్రాస్ సొసైటీ యొక్క సంయుక్త ఆధ్వర్యంలో స్వచ్ఛంద సంస్థల సహకారంతో రక్తదాన శిబిరాలు నిర్వహించిన నిర్వాహకులకు జ్ఞాపికలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ సంస్థల ప్రతినిధులు, రెడ్ క్రాస్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు, రక్త దాతలు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## 4 ట్రిపుల్ ఐటీలకు 48 వేల దరఖాస్తులు..



**వేంపల్లి ప్రతినిధి సూర్యవాస్తవం :** రాష్ట్రంలోని రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం ఆర్జీయూకేటీ పరిధిలోని నాలుగు ట్రిపుల్ ఐటీలకు సంబంధించిన అడ్మిషన్లలో భాగంగా జూన్ 11న వరకు 48 వేల మంది దరఖాస్తు చేసుకున్నారు. నూజివీడు, వేంపల్లి ఇడుపులపాయ, ఒంగోలు, శ్రీకాకుళం, ట్రిపుల్ ఐటీల్లో 2024-25 అడ్మిషన్ల ప్రక్రియకు సంబంధించిన నోటఫికేషన్‌ను ఆర్జీయూకేటీ ఉన్నతాధికారులు మే 6న విడుదల చేశారు. జూన్ 8 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. దరఖాస్తుకు జూన్ 25వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు గడువుంది. ఇంతవరకూ నాలుగు ట్రిపుల్ ఐటీల్లో కలిపి 4,000 సీట్లతో పాటు ఈడబ్ల్యూఎస్ కింద మరో 400 సీట్లు ఉన్నాయి. మొత్తం 4,400 సీట్లు అందుబాటులో ఉన్నాయి. పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన వారికి రిజర్వేషన్ అను సరించి ట్రిపుల్ ఐటీల్లో సీట్లు భర్తీ చేస్తారు. దరఖాస్తుల స్వీకరణ గడువు ముగిసే నాటికి 50 వేలమందికిపైగావిద్యార్థులుదరఖాస్తు చేసుకోవచ్చని ట్రిపుల్ఐటీ ఉన్నతాధికారులు భావిస్తున్నారు. జూలై ఒకటి నుంచి సర్టిఫికెట్ల వెరిఫికేషన్ సీటు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రత్యేక కేటగిరి అభ్యర్థులకు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ జూలై ఒకటి నుంచి నిర్వహించనున్నారు. సైనిక ఉద్యోగుల పిల్లలకు జూలై ఒకటి నుంచి 3 వరకు, క్రీడా కోటా అభ్యర్థులకు జూలై 3 నుంచి 6వ తేదీ వరకు, దివ్యాంగుల కోటా అభ్యర్థులకు జూలై 3న, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కోటా అభ్యర్థులకు జూలై 2, 3 తేదీల్లో, ఎన్‌సీసీ కోటా అభ్యర్థులకు జూలై 3 నుంచి5వ తేదీ వరకు పరిశీలించ నున్నట్లు ట్రిపుల్ ఐటీ అధికార వర్గాలు తెలిపాయి. జూలై 11న ఎంపికైన అభ్యర్థుల జాబితా ప్రకటిస్తారు. 22, 23 తేదీల్లో నూజివీడు, వేంపల్లి ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీల్లో,24, 25 తేదీల్లో ఒంగోలు ట్రిపుల్ ఐటీలో,26, 27 తేదీల్లో శ్రీకాకుళం ట్రిపుల్ఐటీలో ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్లను పరిశీలిస్తారు.

## పార్టీకి వెన్నుపోటు పొడిచిన వారికే స్టోర్‌లు?

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డబ్బులు. సపోర్ట్ చేసిన వారికే నా పదవులు?



**గుంతకల్లు ప్రతినిధి సూర్య న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం తెలుగుదేశం అభ్యర్థి గుమ్మనూరు జయరాం గెలుపు కోసం చాలామంది కష్టపడిన వారు ఉన్నారు కానీ కొంతమంది నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో డబ్బులు తీసుకుని ఎలాగైనా మీరు తెలుగుదేశం పార్టీకి ఓటు వేయకండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే గుంతకల్ నియోజకవర్గం వెంకటరామిరెడ్డి కి ఓటు వేస్తే మీకు అన్ని విధాల సహకరిస్తారని. చెప్పిన వారే ఈరోజు మరలా గుంతకల్ నియోజకవర్గశాసనసభ్యుడుగుమ్మనూ రు.జయరాం దగ్గర మాయమాటలు చెప్పి పదవులు. చౌక దుకాణాలు. ( స్టోర్లు ) కావాలనడం చాలా విడ్డూరంగ ఉందన్నారు ఇంతమంది పామిడి పట్టణంలో ఉన్నటువంటి తెదేపా నాయకులు ఇప్పుడు మేము పార్టీ ఆవిర్భావం నుంచి నప్పటి నుంచి ఉన్నాము నీతి మంతులని చెప్పి ప్రజలతో నిజాయితీపరుల చలామణి అవుతున్నారు. పామిడి పట్టణంలో కొంత మంది నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో డబ్బులు తీసుకున. వేల రూపాయలుజేబులోపెట్టుకున్నవారి ఈరోజు కొంతమంది నాయకులు విమర్శిస్తుంటే చాలా సిగ్గుచేటు అన్నారు వచ్చే శీర్షికలో డబ్బులు తీసుకున్న వారి పేరు కూడా ముద్రించమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సూర్య న్యూస్ కి తెలియజేశారు వచ్చే శీర్షకులు వారి పేరుతో సహా ముద్రిస్తామని తెలియజేశారు వచ్చే శీర్షికలు వారి పేరు వాళ్ళ క్యాడర్ వారి ఫోటోతో సహా ముద్రిస్తాం. ఎందుకంటే తెలుగుదేశం పార్టీ కోసం చాలామంది ఐదు సంవత్సరాలు కష్టపడిన వారికి ఈ మధ్యకాలంలో కొంతమంది కష్టపడిన వారిని పక్కనపెట్టి. మీరు. తెలుగుదేశం పార్టీ కాదు మేమే తెలుగుదేశం పార్టీ అని చెబుతూ పార్టీ కోసం కష్టపడిన వారిని ఎగతాళి చేస్తూ చులకన. చేస్తున్నారు ఇప్పటికైనా ఇలాంటి వారిపై గుమ్మనూరు బ్రదర్స్ జిల్లా అధ్యక్షుడు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## కాంటాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

యోగివేమన యూనివర్సిటీ వి.సీతో

జనసేన పార్టీ నాయకులు మాదాసు మురలీ



**ప్రొద్దుటూరు, (సూర్యవాస్తవం):** జిల్లా కేంద్రమైన కడప నగరంలోని యోగి వేమన యూనివర్సిటీ లోని వైస్ ఛాన్సలర్ చింత సుధాకర్ తో శుక్రవారం ప్రొద్దుటూరు లోని యోగివేమన ఇంజనీరింగ్ కాలేజీ కాంటాక్ట్ అధ్యాపకుల వేతనాల, ఇతర సమస్యల పై జనసేన పార్టీ నాయకుడు మాదాసు మురళీ మాట్లాడారు. గతరెండుసంవత్సరాలుగావై.సి.పీ పాలకుల చేతిలో ప్రొద్దుటూరు ప్రిన్సిపాల్, యూనివర్సిటీ రిజిస్టర్ వారి ఇష్టాను సరంగా ప్రవర్తించి జీఓ 110 అమలుచేయకుండా జీతాబత్యాలు చెలించలేదని, కొంతమంది అధ్యాపకులకు కేవలం రెండు సంవత్సరాల లోనే సాధ్యం కాని పిహెచ్ డి పూర్తి చేసి సర్టిఫికెట్ అందించలేక ఉద్యోగం నుంచి తొలగిస్తామని విచిత్ర దొరణి ప్రిన్సిపాల్, రిజిస్టర్ వ్యవహరిస్తున్నారని వీటి పై జోక్యం చేసుకొని ఉద్యోగులకు న్యాయం చేయాలని వి.సి తో వివరించినట్లు ఆయన తెలిపారు. అనంతరం వి.సిసోమవారంలోపుకచ్చితంగాపరిష్కరిస్తామనిహామీఇచ్చినట్లు తెలిపారు. విసిని కలిసిన వారిలో జనసేన పార్టీ సైనికులు రాజ శేఖర్, రవి,వాసుదేవు, రాజు, తెలుగుదేశం నాయకులు కోదండరాం, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠ్యపుస్తకాలు పంపిణీ



**పులివెందులఅర్బన్ సూర్య వాస్తవం :** ప్రభుత్వము నుండి అందిస్తున్నటువంటి పాఠ్యపుస్తకాలు పులివెందులకు చేరుకోగా వాటిని పులివెందుల మండల పరిధిలోని ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పుస్తకాలు పంపిణీ చేయడం జరుగుతుందని ఎంఈఓ రామనాయుడు పేర్కొన్నారు. ఈ ఈ సందర్భంగా పత్రికా ముఖంగా సమాచారాన్ని తెలియజేస్తూ పులివెందుల మండల పరిధిలోని పాఠశాలలకు సంబంధించి ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు పాఠ్య పాఠ్యపుస్తకాలు8,658 నోట్ బుక్కులు 35,796 బ్యాగులు 1,862, బెల్ట్స్ 3,756 పులివెందుల మండలానికి రావడం జరిగిందని వాటిని ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేయడం జరుగుతుందని, అంతేకాకుండా మండల పరిధిలో ఇంకా పాఠ్యపుస్తకాలు ఇతర సామాగ్రి రావాల్సి ఉంది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రక్తదానం చేసేందుకు యువత స్వచ్ఛందంగా రావాలి

మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మల్లేశ్వరి

**పులివెందుల అర్బన్ సూర్యవాస్తవం :** ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా పులివెందుల పట్టణంలోని డాక్టర్ వైయస్ఆర్ సర్వజన ఆసుపత్రి లోని రక్తనిధి కేంద్రంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం లో యువకులు దివ్య డెంటల్‌క్లీనిక్‌డాక్టర్‌అనూప్‌రెడ్డి తో పాటు 20 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసిన యువకులను సర్వజన ఆసుపత్రి మెడికల్ సూపరిం టెండెంట్ డాక్టర్ మల్లేశ్వరి, ప్రొఫెసర్ డాక్టర్ వరలక్ష్మి, రక్తనిధి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గీతిక, డాక్టర్ నాహిద్ లు ప్రశంసా పత్రాలు అందజేసి రక్తదాతలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ అన్ని దానాల కంటే ప్రాణాలు కాపాడే రక్తదానం దేవుడు మనిషికి ఇచ్చిన గొప్ప వరం అని, కావున 18 సంవత్సరాలు నిండి 60 సంవత్సరాల వయసు కలిగి ఆరోగ్యంగా ఉన్నప్రతిఒక్కరురక్తదానంచేసేందుకుముందుకురావాలనివారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు,నర్సింగ్‌సూపరింటెండెంట్‌కుముదవల్లి,పార్వతి,హెడ్‌నర్స్ విజయనిర్మల, రక్తనిధిల్యాబ్‌టెక్నీషియన్ మహమ్మద్ రఫీ,అన్నమ్మల్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న స్కూల్‌లను వెంటనే సీజ్ చేయాలి

ఎమ్మార్పీస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు యు .రమణ



**అనంతపురం క్రైం ( సూర్యవాస్తవం) :** ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ దళిత విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డీఈఓ ఆఫీస్ ఎదురుగా శుక్రవారం నాడు ధర్నా చేపట్టారు. ఈ కార్యక్రమం ఏపీ ఎమ్మార్పీస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు యు .రమణ, కే పి నారాయణస్వామి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగేష్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ విద్యా సంస్థలు. శ్రీ చైతన్య. విశ్వ భారతి. భాష్యం లాంటి స్కూల్లో పేర్లు పెట్టుకొని పేద విద్యార్థుల తల్లిదండ్రులతో భారీగా వసూళ్లకు పాల్పడుతున్నాయని అనుమతులు లేకుండా ఏడు నుంచి పదవ తరగతి వరకు యదేచ్ఛగా నిర్వహిస్తున్నారు. ఐకాన్, సిబిఎస్, సి బ్యాచ్ ఎస్ బ్యాచ్ అని పేర్లు పెట్టుకుని లక్షలకు లక్షలు వసూలు చేసి పుస్తకాలపై మీద డ్రస్సులు మీద అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థి తల్లిదండ్రుల నడ్డి విరుస్తున్నాయన్నారు. అటువంటి స్కూళ్లపైన డీఈవో పర్యవేక్షణ చేసి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న స్కూల్ లపై తగు చర్యలుతీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏపీ ఎంఆర్పిఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆఫీస్‌ను ముట్టడి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్‌నాయకులువిద్యార్థిసంఘాలు.తరిమెల అనిల్.సిద్ధు శంకర్ పకీరప్ప ఆంజనేయులు మారుతి సీనా. తదితరులు పాల్గొన్నారు

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠినమైన చర్యలు తప్పవు

ఎన్ఫోర్స్మెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు



**సిద్ధవటం సూర్య వాస్తవం :** ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన మైన చర్యలు తప్పవని ఎన్ఫోర్స్మెంట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు హెచ్చరిం చారు. మండలకేంద్రమైన సిద్ధవటం ఎస్.ఈ.బి కార్యాలయంలో శు క్రవారం ఆయన మాట్లాడుతూ సిద్ధవటం మండలంలోని టక్కోలు, దేగనవాండ్లపల్లి గ్రామాలకు చెందిన ట్రాక్టర్లు టక్కోలు పెన్నానది పరివాహక ప్రాంతాల నుంచి ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నట్లు తమకు ఫిర్యాదులు అందుతున్నా య న్నారు. పెన్నానది పరివాహ ప్రాంతంలో అక్రమ ఇసుక రవాణా జరగ కుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇసుకను అక్రమంగా తరలిస్తు ట్రాక్టర్ పట్టుబడితే సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని ఆయన పేర్కొన్నారు.

# పాలనలో మార్పు చూపించిన సీఎం

కడప జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పి .మునిశేఖర్ రెడ్డి



**మైదుకూరు సూర్యవాస్తవం :** కడప జిల్లా టిడిపి అధికార ప్రతినిధి పి .మునిశేఖర్ రెడ్డి చాపాడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే పాఠశాలలు ప్రారంభం అయిన రోజే పిల్లలకు పంచే కిట్ల పైన జగన్ ఫోటో ఉన్నా కూడా జగన్ మాదిరి కక్ష సాధింపులకు వెళ్లకుండా విద్యార్థులకు కిట్లు పంచమని అధికారులకు ఆదేశించినారు.అలాగే ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన కొన్ని హామీలను ప్రచారంలో ప్రజలకు చెప్పిన విధముగా నేను సీఎం అయితే పెట్టే తొలి సంతకం నిరుద్యోగులకు మెగా డీఎస్సీ ద్వారా 16,340 పోస్టులు, ల్యాండ్ టైటిల్ చట్టం రద్దుపై రెండో సంతకం, పింఛన్ 4000 పెంచుతూ మూడో సంతకం, పేదలకు కడుపు నింపుటకు అన్న క్యాంటీన్లు ఓపెన్ చేసుటకు నాలుగవ సంతకం పెట్టి సీఎం గారు ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకు న్నారు. జగన్మోహన్ రెడ్డి మాదిరి కక్ష సాధింపులకు పోకుండా రాబోయే ఐదు సంవత్సరాలలో ఇండియాలోనే ఆంధ్రప్రదేశ్ను నెంబర్ వన్ స్థానానికి తీసుకుపోవుటకు కృషి చేస్తారని ప్రజలకు తెలియజేయడం జరిగింది.

# మాయమాటలు చెప్పే వారి మాటలు విని.మోసపోకండి

పార్టీ కోసం.కష్టపడిన వారిని గుర్తిస్తాం - ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు ప్రతినిధి సూర్య వాస్తవం :** తెలుగుదేశం పార్టీ కోసం గతంలో కష్టపడిన వారిని కచ్చితంగా గుర్తిస్తాం ఎందుకంటే తెలు గుదేశం పార్టీ అంటే క్రమశిక్షణకు మారుపేరునా ఉందని ఎమ్మెల్యే గుమ్మనూ రు జయరాం పాత్రి కేయులు సమావేశం నిర్వ హిం చారు అనంతరం గుమ్మనూ రు జయరాం మాట్లాడుతూ పార్టీ కోసం గతంలో ఎన్నో కష్టాలు పడిన వారిని. కచ్చితంగా గుర్తిస్తాం కొంతమంది. నాయకులు మాపై. లేనిపోని ఆరో పణలు చేస్తు న్నారు అవేవీ నమ్మకండి అందరూ కలిసికట్టుగా పనిచేస్తుంటేనే మేము గెలిచాము మాకు ఓటు వేసిన. వారందరికీ ధన్యవాదాలు ఎందుకంటే మాపై నమ్మకాన్ని ఉంచి ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని చాలామంది అధికారంలోకి రావడానికి చాలామంది కార్యకర్తలు కసితో పని చేశారు కనుక. అలాంటి వారి.రుణం తీర్చు కోలేనిది .అధికారంలోకి వచ్చినంక కొంత మంది నాయకులు కాకుండా మేము అధికా రంలోకి వచ్చాము కదా అని ఓటు వేసిన వారు ఎవరిని మర్చి పొమ్మన్నారు.అందరికీ సేవ చేస్తాం నియో జకవర్గంలో కొంతమంది.మాపై చెప్పి పదవులు రేషన్ షాపులు వాలంటీర్లు ఇప్పిస్తామని చెప్పి డబ్బులు వసూలు చేస్తే అలాంటి వారిని తమ దృష్టికితీసుకు వస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని గుమ్ములూరు జయరాం తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ఇంటి చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

మలేరియా వ్యతిరేక మసోత్సవం - ప్రభుత్వ వైద్యాధికారిణి డాక్టర్ షేక్ రోషిణి

**దువ్వూరు, సూర్యవాస్తవం :** అన్ని గ్రామాలలో ప్రతి ఒక్కరు ఇంటి చుట్టుపక్కల, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మండల ప్రభుత్వ వైద్యాధికారిణి డాక్టర్ షేక్ రోషిణి పేర్కొన్నారు. శనివారం మలేరియా వ్యతిరేక మాసో త్సవం సందర్భంగా మండల పరిధిలోని చిన్నసింగనపల్లె గ్రామంలో స్థానిక వైద్య సిబ్బంది తో కలిసి ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ షేక్ రోషిణి మాట్లాడుతూ ఈ నెల ఒకటో తారీకు నుంచి 30 తేదీ వరకు మలేరియా వారోత్సవాలు జరుగుతున్నా యన్నారు.ఈ మలేరియా వ్యాధి రాకుండా ఉండాలంటే మనము కచ్చితంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని వారు సూచించారు.మన ఇంటి పరి సరాలు శుభ్రంగా ఉంచుకోవాలని అలాగే నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, దోమతెరలు వాడి దోమల బారి నుండి కాపా డు కోవాలని వారు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా ఆరోగ్య సమతుల్య సాధనకై మలేరియా వ్యతిరేక పోరాటాన్ని వేగవంతం చేద్దామని ఆయన పిలుపు నిచ్చారు.అసలు మొదట గ్రామాలలో దోమలు పుట్టకుండా చూసుకోవాలని చెప్పా రు.దోమలు పుట్టకూడదు, దోమలు కుట్టకూడదు. అనే నినాదంతో మనం ముందుకు సాగాలన్నారు. ఈకార్యక్రమంలో పి హెచ్ఎన్ శాంతకుమారి, సిహెచ్ఓ హరి చందన, ఏఎన్ఎం తులసి కుమారి, పంచాయతీ సెక్రెటరీ మౌనిక, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది

# బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి.... జిల్లా ఎస్పీ





**అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) :** బక్రీద్ పండుగను మత సామరస్యంతో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ గౌతమిసాలి పిలుపునిచ్చారు.శుక్రవారం స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ లో బక్రీద్ పండుగ సంద ర్భంగా ముస్లిం మత పెద్దలు, పోలీసు అధికా రులతో ఎస్పీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముస్లిం మత పెద్దలతో ముఖాముఖి మాట్లాడారు. ఏవైనా ఇబ్బందులుంటే తెలుసుకుని పరిష్కరిం చాలనే ఉద్దేశ్యంతోనే ఈ సమావేశం నిర్వహిం చామని ఎస్పీ తెలిపారు.అనంతపురం జిల్లా... మత సామరస్యానికి ప్రతీక అని, జూన్ 17వ తేదీ బక్రీద్‌పండుగనుఎలాంటిఇబ్బందులు తలెత్తకుండా సంతోషంగా జరుపుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే వార్తలపై అప్రమత్తంగా ఉం డాలని, ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే పోలీస్ అధికారులకు తెలియజేయాల న్నారు.అనంత పురంలో ముస్లిం సోదరులు ఎక్కువగా ఉన్నారని... బక్రీదు పండుగను అన్ని మతాల వారు పరస్పరం సహకరించుకొని సోదర భావంతో పండుగను జరుపుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడ ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని భద్రతా ఏర్పాట్లుచేపట్టామన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే వెంటనే జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాల న్నారు. అనంతపురంలో ఉన్న జంతు వధశాలల నందు నీటి సమస్య పారిశుద్ధ్యం, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా మున్సిపల్, విద్యుత్ అధికారులు ఏర్పాట్లు చేసేలా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈసమావేశంలో అనంతపురం డీఎస్పీ టి.వి.వి ప్రతాప్, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజు, సి.ఐ లు క్రాంతికుమార్, ధరణికిశోర్, ప్రతాప్ రెడ్డి, ఆర్ ఎస్ ఐ జాఫర్ మరియు ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# కోట గేటు తాళాలు ఇవ్వాలని వినతి



**సిద్దవటం సూర్యవాస్తవం :** మండలకేంద్రమైన సిద్దవటం కోట గేటు తాళాలు ఇవ్వాలని పరకోట నందు ఉన్న బిస్మిల్లా- షా- ఖాద్రి దర్గా మోజన్ సలీం ఖాద్రి విన్నవిస్తున్నారు. మండలకేంద్రమైన సిద్దవటంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ తన పూర్వీకుల నుంచి పరకోటలో నివాసం ఉంటున్నా మని వారి తదనానంతరం తాను పరకోటలో నివాసం ఉంటున్నానన్నారు. పరకోట లోకి వెళ్లాల ంటే సాయంత్రం 6 గంటలకు కోట సిబ్బంది ప్రధాన గేటు తాళాలు వేసి వెళ్తున్నారన్నారు. గతంలో తనకు ఒక సెట్టు తాళాలు ఇచ్చారన్నారు. ఈ ఏడాది డిసెంబర్ 31వ తేదీన కోటలో పనిచేసే సిబ్బంది సుబ్రహ్మణ్యం పాత తాళాలను మార్చి కొత్తగా తాళాలు వేయడం జరిగిందన్నారు. అయితే తనకు మాత్రం ఒక సెట్టు తాళాలు ఇవ్వలేదని వాపోయాడు. తాను పర కోటలో నివాసం ఉంటు న్నానని తనతో పాటుగా భార్య, 8 సంవత్సరాల వయసు కలిగిన కుమార్తె ఉన్నారన్నారు. రాత్రి వేళల్లో పాములు సంచరిస్తుంటాయాని, ఆరోగ్య సమస్యలు తలెత్తితే రాత్రి వేళల్లో తమ పరిస్థితి ఏంటని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పురాతత్వ సర్వేక్షణ అధికారులు స్పందించి కోట గేటుకు సంబందించిన ఒక సెట్టు తాళాలు తనకు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు.



# అడ్డదారులలో ఎడిఫై స్కూలుకు అనుమతులు






**అనంతపురం క్రైం ( సూర్యవాస్తవం) :** అనంతపురం నగరంలో అనుమతులు లేకుండా నడుపుతున్న విద్యాసంస్థలపై కాసులకు కక్కుర్తి పడి అపార్ట్మెంట్లలోబిల్డింగ్ నిర్మాణంలో ఉన్నప్పటికీ విద్యాసంస్థలకు అనుమతులు మంజూరు చేసిన జిల్లా డిప్యూటీ డిఇఓ శ్రీనివాసరావు నీ ఎంఈఓ వెంకటస్వామి ని విధుల నుంచి తొలగించాలని శుక్రవారం నాడు విజయవాడలోని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయంలో విద్యాశాఖ డైరెక్టర్ పార్వతి కి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివారెడ్డి రాష్ట్ర ఉపాధ్యక్షులు కుల్లాయిస్వామి మాట్లాడుతూ అనంతపురం నగరంలో నిర్మాణంలో ఉన్న నిబంధనలకు విరుద్ధంగా ఉన్న సీబీఎస్సీ కేం బ్రిడ్జ్ కోర్స్ తో నడుపుతున్న ఎడిఫై వరల్డ్ స్కూల్ కు అనుమతులు మంజూరు జారీ చేసిన విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నగరం లో అపార్ట్మెంట్లలో నిర్మాణంలో ఉన్న బిల్డింగులలో విద్యాసంస్థలకు కాసులకు కక్కుర్తి పడి అనుమతులు మంజూరు జారీ చేసిన డిప్యూటీ డిఈఓ శ్రీనివాసరావు ని ఎంఈఓ వెంకటస్వామిని విధుల నుండి తొలగించాలని పేర్కొన్నారు.. అనంతపురం నగరంలోనే దాదాపు పది సంవత్సరాల

- మంజూరు చేసిన జిల్లా విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి
- అడ్డగోలుగా అనుమతులు ఇస్తున్న డిప్యూటీ డిఈఓ శ్రీనివాసరావును సస్పెండ్ చేయాలి
- పదిసంవత్సరాలనుంచి అనంతపురంలో తిష్ట వేసిన ఎంఈఓ వెంకటస్వామిని విధులనుండి తొలగించాలి
- అపార్ట్మెంట్లో నడుపుతున్న భాష్యం స్కూల్ను సీజ్ చేయాలి
- కార్పొరేట్ విద్యాసంవత్సర పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్ముతున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలిలి
- విద్యాశాఖ డైరెక్టర్ పార్వతికి ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతి పత్రం

నుంచి ఎంఈఓగా వెంకటస్వామి ఎలా కొనసాగుతారని ప్రశ్నించారు. తక్షణమే ఎంఈఓ వెంకటస్వామిని విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా బిల్డింగ్ నిర్మాణంలో జరుగుతున్నప్పటికీ భాష్యం స్కూల్ కి జిల్లా విద్యాశాఖ అధికారులు ఏ ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా అనుమ తులు మంజూరు జారీ చేశారని పేర్కొన్నారు. తక్షణమే భాష్యం స్కూల్ అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గత నెల రోజులుగా అనంతపురం జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ ప్రైవేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్ముతున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఇప్పటికైనా అనుమతులు లేకుండా నడుపుతున్న విద్యాసంస్థల పైన ఒక అనుమతి తీసుకొని మూడు నాలుగు బ్రాంచ్లు నడుపుతున్న విద్యాసంస్థల పైన పాఠ్యపుస్తకాల అమ్ముతున్న విద్యాసంస్థలపైన చర్యలు తీసుకోకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఉద్యమాలు చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు..ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్రఆఫీస్ బేరర్స్ నాసర్ జి, మస్తాన్,వలరాజు, బండిచలపతి,షాబీర్ భాష తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర మంత్రివర్గ కూర్పులో రాష్ట్రానికి అన్యాయం

### పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి

**కడప బ్యూరో సూర్య వాస్తవం :** రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ నిర్మాణాత్మక రాజకీయ పార్టీగా బాధ్యతాయుతంగా తన పాత్రను పోషిస్తుందని పిసిసి మీడియా ఛైర్మన్ తులసిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర మంత్రి వర్గ కూర్పులో రాష్ట్రానికి అన్యాయం జరిగిందని పేర్కొన్నారు. 29 మంది పార్లమెంటు సభ్యులు ఉన్న మధ్యప్రదేశ్ కు 5 మంత్రి పదవులు, 28 మంది పార్లమెంటు సభ్యులు ఉన్న కర్ణాటక కు 5 పదవులు, 26 మంది పార్లమెంటు సభ్యులు ఉన్న గుజరాత్ కు 5 మంత్రి పదవులు, 25 మంది పార్లమెంటు సభ్యులు ఉన్న రాజస్థాన్కు 5 మంత్రి పదవులు ఇవ్వగా, 25 పార్లమెంట్ సభ్యులు ఉన్న ఆంధ్రప్రదేశ్ కు 3 మంత్రి పదవులు ఇవ్వడం మాత్రమే జరిగింది. ఈ విధంగా కేంద్ర మంత్రివర్గం పదవుల్లో రాష్ట్రానికి అన్యాయం జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ పట్ల నరేంద్ర మోదీ చిన్నచూపు చూడడం జరిగిందన్నారు. కేంద్ర క్యాబినెట్ మంత్రి పదవుల్లో 1 పార్లమెంటు సభ్యులు ఉన్న బీహార్ కు చెందిన హెచ్. ఏ.ఎం. పార్టీకి ఒక క్యాబినెట్ పదవి, 2 పార్లమెంటు సభ్యులు ఉన్న జె.డి.ఎస్.కు ఒక క్యాబినెట్ పదవి, 5 మంది పార్లమెంటు సభ్యులు ఉన్న ఎ.ల్జే.పి. కు 1 క్యాబినెట్ పదవి ఇవ్వగా, 16 మంది పార్లమెంట్ సభ్యులు ఉన్న తెలుగుదేశం పార్టీకి కూడా 1 క్యాబినెట్ ఇవ్వడం జరిగింది. అది కూడా సామాన్యులకు సంబంధంలేని పౌర విమాన శాఖ ఇచ్చారన్నారు. ఒక్కు (1) ఎంపీ ఉన్న హెచ్.ఏ.ఎం పార్టీకి ఒక్క (1) క్యాబినెట్ పదవి, రెండు (2) ఎంపీలు ఉన్న జెడిఎస్ కు ఒక్క (1) క్యాబినెట్ పదవి ఇవ్వగా, రెండు (2) ఎంపీలు ఉన్నజనసేనకు ఒక్క పదవి కూడా ఇవ్వలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ లో 26 జిల్లాలు ఉండగా నిబంధనల ప్రకారం ముఖ్యమంత్రి తో సహా 26 మందికి మంత్రి పదవులు ఇవ్వవచ్చన్నారు. కానీ కడప జిల్లాకు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వలేదని ఆరోపించారు. జిల్లాలో తెలుగుదేశం పార్టీ తరపున నలుగురు (4), మిత్రపక్షమైన భారతీయ జనతా పార్టీ తరపున ఒకరు (1) గెలిచినప్పటికీ ఒకరికి కూడా మంత్రి పదవి ఇవ్వకపోవడం శోచనీయమన్నారు.ఇదికడప జిల్లాకు అవమానకరమన్నారు.

# ఏపీఎండిసి చట్ట వ్యతిరేక మైనింగ్ నడుపుతున్న అధికారులపై చర్యలు

### సిఐటియు, ఫిర్యాదుపై డిడిఎంఎస్ అధికారులు చర్యలకు ఆదేశాలు

**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం) :** రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబులవారిపల్లె మండలం మంగంపేట ఏపీఎండిసి మైనింగ్లో బ్లాస్టింగ్ ఇంచార్జ్, సర్వేర్లు, లేకుండా, అనుభవం లేని వారితో మైనింగ్ యాక్ట్ కు చట్ట వ్యతిరేకంగా మైనింగ్ నడపడంపై , కార్మికులకు రక్షణ కల్పించాలని, అర్హత కలిగిన అధికారులు నియమించాలని,ఏప్రిల్ 30న మైనింగ్ సేఫ్టీ అధికారులు నెల్లూరు రీజియన్ డిడిఎంఎస్ కు, సిఐటియు అన్నమయ్య, జిల్లా అధ్యక్షులు, సిహెచ్ చంద్రశేఖర్, ఫిర్యాదు చేశారు. దీనికి స్పందించి, మే 20వ తేదీన, విచారణ అధికారి, నెల్లూరు రీజియన్ సేఫ్టీ అధికారి కోటం నాయుడు, మంగంపేట సందర్శించి, ఫిర్యాదు దారుడు, చంద్రశేఖరు, మైనింగ్ అధికారులను, ప్రత్యక్షంగా,విచారించగా, రికార్డులు పరిశీలించగా, ఫిర్యాదు దారుడు చంద్రశేఖర్, ఇచ్చినది వాస్తవమే,అనితేల్చారు.మైన్స్ 1952 ఆక్ట్ ప్రకారం, సంబంధితబాధ్యుల అధికారులపై, శాఖా పరమైన, చట్టపరమైన, చర్యలు తీసుకోవాలని, నెల్లూరు రీజియన్, డి ఎంఎస్,డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ అధికారి,రఘుపతిపెద్దిరెడ్డి,ఆదేశించారు.ఏ విషయంసి హెచ్చంద్రశేఖర్కిపోస్ట్ద్వారా తెలియజేశారు.స్పందించినసేఫ్టీఅధికారులకు, చంద్రశేఖర్ సిఐటియు తరపున అభినందనలు తెలిపారు.

# భవిత పాఠశాలను సందర్శించిన ఎంఈవో..!



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈఓ

**దువ్వూరు, సూర్య వాస్తవం :** మండల కేంద్రమైన దవ్వూరులోని తెలుగు గంగ బంగ్లా ఆవరణం నందు భవిత పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ స సందర్శించడం జరిగింది. శుక్రవారం మండలంలోని దివ్యాంగుల పిల్లలు 200 మంది పిల్లలు ఉండగా భవిత పాఠశాలకు వస్తున్నది దివ్యాంగు పిల్లలు 18 మంది మాత్రమే అని గుర్తించారు.వీరికి ప్రభుత్వం నుంచి వచ్చే సౌకర్యాల గురించి, భవిత పాఠశాల యందు ఫిజియోథెరఫీ, స్పీచ్ థెరపి, బిహేవియర్ థెరఫీ,అలవెన్సులు వంటి మొదలకు సౌకర్యాల గురించితెలియజేయడంజరిగింది.యంఈఓదివ్యాంగులపిల్లలవచ్చేసౌకర్యాలు సదుపాయలను గురించి తెలుసుకొన్నారు బీ పిల్లల తల్లిదండ్రులకు తగిన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో భవిత పాఠశాల ఉపాధ్యాయులు వీరాస్వామి, విజయ,ఆయా, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ను కలిసిన జనసేన నాయకులు



**మైదుకూరు సూర్య న్యూస్:** మైదుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ని హైదరాబాద్ లో కలిసిన జనసేన నాయకులు.ఇకపై పరిపాలనలో సైతం సుధాకర్ యాదవ్ మార్క్ ఉండేలా సకల జనులకు ఆమోదయోగ్యమైన పరిపాలన ఉండేలా ఆయనకు శక్తిని ఆశీస్సులను అందివ్వాలని శక్తిపీఠం జోగులాంబ అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు చేపించి ఫల ప్రసాదం అందజేయడం జరిగింది.తదుపరి రాబోవు రోజుల్లో జనసేన నాయకులకు, కార్యకర్తలకు అన్ని రకాల అండ దండలు వుంటాయని భరోసా నిస్తూ ఇష్టాగోష్టిగా మాట్లాడడం జరిగింది.సమావేశంలో జనసేన నియోజకవర్గం సీనియర్ నాయకుడు కృష్ణమూర్తితో పాటు రామ గోవిందు, కర్రెపుల్లయ్య, విశ్వేశ్వరయ్య, జనసేన కౌన్సిలర్ వాదనపల్లి బాబు పాల్గొన్నారు.

# గోవధ చేయకండి

– ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన సిఐ మురళి



**అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) :** బక్రీద్ సందర్భంగా గోవధ జరగకుండా చూడాలని పోలీసులకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. గోవులను తరలించకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ఇందులో భాగంగా పత్తికొండ టౌన్ సిఐ మురళి ముస్లిం మైనారిటీ పెద్దలను ఉద్దేశించి మాట్లాడుతూ రానున్న బక్రీద్ పండగ నాడు గోవధ చేయరాదని హిందువులు ముస్లిమ్స్కలిసిమెలిసిఉండి ఒకరినొకరు గౌరవించుకోవాలని మనోభావాలు దెబ్బతినకుండా శాంతియుతంగా బక్రీద్ పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు, బిలాల్ మసీద్ కమిటీ సభ్యులు అజ్మతుల్లా ఖాన్ , బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# 18వ రాష్ట్ర మహాసభ పోస్టర్‌ను ఆవిష్కరించిన మెడికల్ ఆఫీసర్



**బంగారుపాల్యం సూర్య వాస్తవం :** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం బంగారుపాలెం మండలం పరిధిలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ కె. శిరీష చేతులు మీదుగా ఈనెల 27వ తేదీన గుంటూరులో జరగబోవు ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 18వ రాష్ట్ర మహాసభలకు సంబంధించిన పోస్టర్ ను శుక్రవారం ఉదయం ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో చిత్తూరు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ ఎం ప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కే.వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో బంగారు పాల్యం బ్రాంచి అధ్యక్షులు సుమతి భాయ్, కార్య దర్శి ఆర్. నిజాముద్దీన్, ట్రెజరర్ మాధురి, డాక్టర్లు స్వరూప్ నాయక్, డాక్టర్ అఖిల్, డాక్టర్ విజయ్ కుమారి, డాక్టర్ శాలిని, స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్ట్ గ్రేడ్ వన్ కవిత, వంశి, ల్యాబ్ టెక్నీషియన్ నీలా, మాలతి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు.


# విలేఖరులు కావలెను

ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి

**కడప జిల్లా**

**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం, కమలాపురం
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు రూరల్,
మైలవరం, పెద్దముడియం
**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, రాజుపాళెం

**మైదుకూరు నియోజకవర్గంలో**
మైదుకూరు ఆర్.సి. ఇన్‌చార్జి
ఖాజీపేట, బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు రూరల్, కలసపాడు,
కాసినాయన, పోరుమామిళ్ళ
**పులివెందుల నియోజకవర్గంలో**
సింహాద్రిపురం, వేంపల్లి రూరల్

**అన్నమయ్య జిల్లా**

**రాయచోటిలో**
రాయచోటి రూరల్, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
కలికిరి, గుర్రంకొండ, వాయల్పాడు,
పెద్దమండెం
**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి టౌన్,రామసముద్రం

**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
తంబళ్లపల్లి ఆర్.సి.ఇన్‌చార్జి
పిటియం, మొలకలచెరువు,
తంబళ్లపల్లె, బి.కొత్తకోట,
పెద్దమండెం, కురుబలకోట
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.com

**ఇర్షాద్ బేగ్**
సెల్ : 76720 42522
8500425222


# మండల స్టాక్ పాయింట్ ను సందర్శించిన ఏపీసీ నిదియదేవి



**అనంతపురం టౌన్ ( సూర్య వాస్తవం) :** సమగ్ర శిక్ష ఎపిసి శ్రీమతి వైకోం నిదియా దేవి శుక్రవారం రాప్తాడు లోని స్టూడెంట్ కిట్స్ మండల స్టాక్ పాయింట్ ను సందర్శించారు. ఇప్పటి వరకు విద్యార్థి కిట్లకు సంబంధించి ఏ వస్తువులకు వచ్చాయి, ఏ ఏ పాఠశాలలకు పంపిణీ చేశారు అనే అంశాలను పరి శీలించారు. పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలను వెంటనే విద్యా ర్థులకు పంపిణీ చేసేలా ప్రధానోపాధ్యాయులకు తెలియజే యాలని తెలిపారు. మిగతా వస్తువులైన బ్యాగులు బెల్టులు, షూలు తదుపరి తేదీలు ప్రకటించిన మీదట ఇవ్వాలని సూచిం చారు. స్టాక్ పుస్తకాన్ని ఎలా పారదర్శకంగా నిర్వహించాలో ఎంఈఓ కుళ్లాయప్ప, ఎం ఆర్ సి బృందానికి తెలియ చెప్పారు

# పుట్ట సుధాకర్ యాదవ్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

పందిటి డేవిడ్..



**కడప సూర్య వాస్తవం :** టిడిపి మైదుకూరు ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్ కు మంత్రి పదవి ఇవ్వాలని జఫన్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్, బద్రి పల్లె టిడిపి నాయకులు పందిటి డేవిడ్ అన్నారు. శుక్రవారం ఆయన కడపలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ మైదు కూరు ప్రజలు పుట్ట సుధాకర్ యాదవ్ కు పట్టం కట్టడం సంతోష దగ్గ విషయమని అన్నారు. అదేక్రమంలోప్రజలు చంద్రబాబు నాయుడుకిపట్టంకట్టారు అన్నారు. మైదు కూరు నియోజకవర్గంలో పుట్ట సుధాకర్ యాదవ్ ను ఓడించేందుకు ఎన్ని కుట్రలు పండిన సుధాకర్ యాదవ్ మాత్రం తనదైన శైలిలో ముందుకెళ్లి ప్రజల మన లను పొందార ని అన్నారు. ఇటువంటి నాయకుడికి మంత్రి పదవిలో చోటిస్తే పార్టీ ప్రతిష్టకు ఎంతో దోహద పడుతుం దని అన్నారు. తెలుగు దేశం పార్టీ క్యా డర్ను అతలాకుతలం చేసినప్పటికీ అంద రినిఒకతాటిపై తీసుకొచ్చి నియోజ కవర్గం లోవిజయంచేకూర్చారని ఆయన అన్నారు. మరింతఅభివృద్ధి చెందాలంటే మైదుకూరు నియోజకవర్గం నుండి గెలుపొందిన పుట్ట సుధాకర్ యాదవ్ కు మంత్రి పదవిలో చోటు ఇవ్వాలని ఆయన అన్నారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో టీటీడీ బోర్డు చైర్మన్ గా ఎంతో పేరు తెచ్చుకున్న నాయ కుడు సుధాకర్ యాదవ్ అని అన్నారు..

# జామియా మసీదు ప్రార్థనలో ముక్కా సాయి వికాస్ రెడ్డి



**రైల్వే కోడూరు (సూర్యవాస్తవం):** రైల్వేకోడూరు నియోజకవర్గంలోని మైనార్టీలు తమ కుటుంబంపై చూపిస్తున్న అభిమానం రాష్ట్ర నాయకులు, టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి తన యుడు ముక్క సాయి వికాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం రైల్వే కోడూరు పట్టణంలోని జామియా మసీద్ వద్ద ప్రత్యేక ముస్లింల ప్రార్థనలో సాయి వికాస్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఉమ్మడి అభ్యర్థి ఆరవ శ్రీధర్‌ను ముస్లింలందరూ ఏకపక్షంగా నిల బడి ముక్కా కుటుంబానికి అండగా నిలిచారని వారి సేవలు ఎప్పుడు మరోబోమని నాడి కొట్టుకున్నంత వరకు నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటామని అన్నారు. ప్రతి అవసరాన్ని తీర్చే విధంగా తమ తండ్రి అన్ని విధాల సహరస్తారని సాయి వికాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మౌలా, మస్తాన్ షేక్, జుబేర్, సయ్యద్ మనో తోపాటు ముస్లిం మత పెద్దలు పాల్గొని సాయి వికాస్ రెడ్డిని ఘనంగా పూలమాలలతో సన్మానించారు.

# ఆర్‌టిఐ ద్వారా సమాచారం పొందడం మానవ హక్కు

**ఖాజీపేట సూర్య వాస్తవం :** సమాచార హక్కు పొందడం ఎంతో విలువైంది ఈ హక్కు వినియోగించుకోవడం ప్రతి పౌరుడు ప్రభుత్వ పని తీరును గమనించడానికి ప్రభుత్వం నుంచి జవాబు రాబట్టి తద్వారా యంత్రాంగం పనితీరు మెరుగుపరచడానికి ప్రభుత్వం అధికార కార్యకలా పాల్లో కృషి చేయవచ్చు ప్రజలకు ప్రభుత్వం అమలు చేసే కార్యక్రమాలు పథకాల గురించి అవ గాహన పెంచుకోవడానికి ఈ సమాచార హక్కు చట్టం చాలా ఉపయోగ పడుతుంది ప్రభుత్వం పార్లమెంటులో సమాచార హక్కు చట్టాన్ని 2005 జనవరి 12 నుంచి అమలు చేసింది ఈ చట్టంలో పేర్కొన్న పరిమితులు దేశ పౌరులు అందరూ తప్పకుండా వినియోగించు కోవచ్చని అధికారి కంగా ప్రకటన వెలువడింది ఏ పౌరుడైన తనకు అవసరమైన సమాచారం కోసం యంత్రాంగంలో పౌరసమాచార అధికారి వద్ద సూచించిన నమూనా లో సమాచారం పొందే హక్కు ఉంటుంది ఒక దరఖాస్తు దాఖలు చేయాలన్న పౌర సమాచార అధికారికి అడగగానే ప్రతి పౌరుడు సమాచారం హక్కుకలిగిఉంటుంది తప్పకుండా పౌర సమాచార అధికారి సమా చారం ఇవ్వాల్సి ఉంటుంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రత్యేక సమాచారం పొందే హక్కు తప్పనిసరిగా పాటించాలి

**సమాచారం కోసం ఉపయోగించాల్సిన చట్టాలు:** సెక్షన్ 6(1) సమాచారం కోరే హక్కు 1. సెక్షన్ 4(1) నెలవారి జీతభత్యాలను అధికారులు. ప్రజలకు చెప్పాల్సిందే సెక్షన్ 6(2) సమాచారం అడిగే హక్కు మనది. అది మీకు ఎందుకు అని అడిగే హక్కు అధికారులకు లేదు సెక్షన్ 6(3) వారికి కానీ సమాచారాన్ని మరో కార్యాలయానికి పంపాల్సిన బాధ్యత అధికారులదే సెక్షన్ 7(1) 30 రోజులలోపు సమాచారం ఇవ్వాల్సిందే వ్యక్తి జీవితానికి స్వేచ్ఛకు సంబంధం చిన్నదైతే 48 గంటల్లోపు వివరణ ఇవ్వాలి సెక్షన్ 18 (8బి) దరఖాస్తును స్వీకరించేందుకు తిరస్కరించిన తప్పుడు అసంపూర్తి తప్పుదోవ పట్టించే సమాచారం ఇచ్చిన అధికారులకు 50 వేల రూపాయలు జరిమానా విధిస్తారు సెక్షన్-2 ప్రజలందరూ ప్రభుత్వ రికార్డులను తనిఖీ చేయ వచ్చు సెక్షన్ 7 30 రోజులు దాటితే వచ్చే సమా చారం ఉచితం సెక్షన్ 8(3) గడచిన ఎన్ని సంవత్సరాల సమాచారమైనా పొందవచ్చు సెక్షన్ 4(4) మాతృభాష తెలుగులో సమాచారం ఇవ్వాల్సిందే సెక్షన్ 18 (3) అధికారులే కమిషన్ ఎదుట స్వయంగా హాజరు కావాలి సెక్షన్-2 (బిఐఐ) ప్రతి పేజీని అధికారులు ధ్రువీకరించి ఇవ్వాలి ఇది సెక్షన్ల వారీగా అవగాహన కల్పించుకోవచ్చు సమాచార హక్కు కేవలం రికార్డులు పబ్లిక్ అథారిటీ నిర్వాహకులను దరఖాస్తుదారు సందర్శించే అవకాశం కల్పించింది ఈ చట్టం గురించి ఇంకా ప్రజల్లో సరైన అవగాహన లేదు జిల్లా ఉన్నత అధికారుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది కొన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పంచాయతీల్లో ఈ చట్టం గురించి కనీసం బోర్డులు కూడా ఉంచడం లేదు అన్నీ ఉన్నా కొన్నింటిని మూలన పడేశారు అధికారులు ప్రతి పౌరుడికి సమాచార హక్కు కల్పించడం ఎంతో అవసరం ఉంది


# ప్రతిరోజు మంచినీటి సరఫరా అందేలా చూడాలి

**పులివెందుల అర్బన్ సూర్య వాస్తవం :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలో ప్రతిరోజుమంచినీటిసరఫరాఅందేలా చూడాలని, చెత్త సేకరణ కార్యక్రమాలు మరింత మెరుగుపరచాలని మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి అధికారులకు సూచించారు వాటిలో భాగంగా శుక్రవారం మున్సిపల్ కమిషనర్ రమణా రెడ్డి పట్టణము లోని పలు ప్రాంతాలలో పర్యటించారు. ముఖ్యంగా పట్టణము నందుప్రతిరోజూమంచినీటిసరఫరాజరిగేలాచూడాలనిసంబంధిత అధికారు లకు సూచించారు. అంతేకాకుండా పైప్ లైన్ లీకేజీల ద్వారా నీటి వృధాను అరికట్టాలన్నారు. ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమాన్ని మరింత మెరుగు పరచడానికిచర్యలుచేపట్టాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మురళీధర్‌టౌన్‌ప్లానింగ్‌అధికారిఅజయ్ కుమార్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# అదృష్టమైన వ్యక్తి అడవిలో చెట్టుకు శవమై వేలాడుతున్నాడు

## ఎవరో చంపి చెట్టుకు ఉరి వేసారంటున్న కుటుంబ సభ్యులు - 18 రోజులపాటు పోలీసులు అడవిలో గాలింపు చర్యలు





**లక్కిరెడ్డిపల్లి సూర్యవాస్తవం :** మండలంలోని పాలెం పంచాయతీలోని బురుజుపల్లికు చెందిన చిన్న కొండు సుదర్శన్ (40) అనే వ్యక్తి 18 రోజుల నుంచి కనబడలేదని పోలీసులకు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. 18 రోజులుగా పోలీసులు శేషాచలఅడవుల్లోగాలింపు చర్యలు చేపట్టగా ఎట్టకే లకు శుక్రవారం మనమోతుల గుట్ట సమీపంలో చెట్టుకు వేలాడుతున్న సుదర్శన్ ను అక్కడున్న గొర్రెల కాపరులు గమనించి బంధువులకు తెలపగా వెంటనే పోలీసులు బంధువులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా అదృశ్యమైన వ్యక్తి సుదర్శన్ చెట్టుకు శవమై వేలాడుతున్నాడని నిర్ధారించారు. వివరాలు ఇలా ఉన్నాయి. మే నెలలో చిన్నకొండు సుదర్శన్ మంగళవారం సాయంత్రం బురుజుపల్లి సమీపంలోని శేషాచల అడవుల్లోకి వేట కోసం వెళ్లిన సుదర్శన్ ఆరోజు రాత్రి, మరుసటి రోజు వరకు ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వేచి చూశారు. నాలుగు రోజులు గడిచిన ఇంటికి రాకపో వడంతో జూన్ 1వ తేదీన లక్కిరెడ్డిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.అప్పటినుంచి పోలీసులు శేషాచల అడవుల్లో గాలింపు చర్యలు చేపట్టారు. అయితే కుటుంబ సభ్యులు మాత్రం ఎన్నికలు ముగిసినప్పటి నుంచి కనిపించక పోవడంతో ఎవరో చంపి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తూ వచ్చారు. వేటకు జతగా వెళ్లిన వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించారు.అయినా అదృశ్యమైన వ్యక్తి ఆచూకీ అంతుచిక్కకపోవడంతో కుటుంబ సభ్యు లకు మరింత అనుమానాలు ఎక్కువయ్యాయి. శరీరం మాత్రం 18 రోజులు అయిన చెట్టుకు అలాగే వేలాడుతుంది.18 రోజుల ముందు తానే ఉరివేసుకుంటే శరీరంలో అవయవాలు షర్టు అలాగే ఉన్నాయని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ఎవరో చంపి అడవిలోకి తీసుకెళ్లి చెట్టుకు ఉరివేసారని మృతుని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఎస్ ఐ విష్ణువర్ధన్ తమ సిబ్బందితో రాత్రింబవళ్లు గాలింపు చర్యలు చేపట్టారు అయినా అంతుచిక్కకపోవడంతో పోలీసులు మరింతగా గాలింపు వేగం పెంచారు.శుక్రవారం పాలెం గ్రామానికి చెందిన కొంతమంది గొర్రెల కాపరులు అడవిలో గొర్రెలను కాస్తుండగా మామిడి చెట్టు వద్ద కొన్ని పక్షులు వాలి ఉండడంతో దగ్గరకు వెళ్లి పరిశీలించగా గొర్రెల కాపరులు అదృశ్యమైన సుదర్శన్ గా గుర్తించి వెంటనే కుటుంబ సభ్యులకు తెలియజేశారని భార్య శివమ్మ కుమారుడు వంశీ పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. అయితే ఎవరో చంపి ఇక్కడ ఉరి వేశారా లేక తనే అడవికి వచ్చి ఉరి వేసుకున్నాడా అన్న విషయంపై పోలీసులు శనివారం పంచనామా నిర్వహించిన తర్వాత తేలుతుందని ఎస్ఐ తెలిపారు. శవం మాత్రం ఉరి వేసుకుని వేలాడుతుండగా కాళు మాత్రం కాలినట్లు ఉన్నాయని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.ఏది ఏమైనా శనివారం పంనామాలో తేలుతుందని పోలీసులు తెలిపారు.



# రైల్వే కోడూరు అభివృద్ధికి పోటీ పడండి, కక్ష సాధింపులు వద్దు

## మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు




**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం):** రైల్వేకోడూరు లో ఇటీవల ఉమ్మడి అభ్యర్థి గెలిచిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో కొంతమంది అల్లరి మూకలు వైసీపీ చేసిన అభివృద్ధిని దురుద్దేశంతో తమ పార్టీ నాయకుడు రామిరెడ్డి ధ్వజారెడ్డి , సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎండలకు, వర్షానికి ప్రజలను దృష్టిలో ఉంచుకొని నిర్మించిన బస్ షెల్టర్ ను ధ్వంసం చేసిన విషయం తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు జరిగిన సంఘటనను తోలుగేట్ వద్ద పరిశీలించి, అనంతరం చిట్వేల్ రోడ్డులో ఉన్న శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన సందర్భాన్ని కూడా ఆయన సంబంధిత కార్యకర్తలతో పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ తాను 20 సంవత్సరాలుగా రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని అయితే ప్రతిపక్షాల జోలికి వెళ్లలేదని, ముఖ్యంగా తాను చీమకు కూడా హాని తలపెట్టలేదని విషయాన్ని అల్లరిమూకలు తెలుసుకోవాలని ఆయన హితవు పలికారు. శుక్రవారం రైల్వే కోడూరు పట్టణంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. ముఖ్యంగా అధికారం అధికారం చేపట్టిన నాయకులు అభివృద్ధిపై దృష్టి పెట్టి పోటీ తత్వాన్ని కలిగి ఉండాలని ఆయన అన్నారు. కేవలం కక్ష సాధింపులు, దురుద్దేశాలు ప్రక్కన పెట్టకోవాలని ఆయన ఆగ్రహాన్ని వ్యక్తంచేశారు.ఈకార్యక్రమంలోమండలఉపాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి, చెవ్వు శ్రీనివాస్ల రెడ్డి, సుధాకర్ రాజు, రఘు, నాగరాజా,కె రమణారెడ్డి, దొంతి రెడ్డి రాజారెడ్డి ,వైయస్ కరిముల్లా, బత్తల సుబ్రహ్మణ్యం, మల్లికార్జున, వినోద్ ఖన్నా, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ ఉద్యాన కళాశాల విద్యార్థులకు విద్యతో చక్కటి భవిష్యత్తు

## అసోసియేట్ డీన్ డాక్టర్ గోపాల్



**రైల్వే కోడూరు (సూర్య వాస్తవం) :** విద్యార్థులకు చక్కటి విద్యతో ఉన్నత భవిష్యత్తును ఎంచుకోవచ్చు అని డాక్టర్ వైయస్సార్ ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ గోపాల్ అన్నారు. శుక్రవారం రైల్వే కోడూరు మండలంలోని అనంతరాజుపేట ఉద్యాన కళాశాల ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాత విద్యార్థులకు వీడ్కోలు, కొత్త విద్యార్థులకు స్వాగతాలు ద్వారా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీఎండిసిపిఓ సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యాన కళాశాలలో చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరి రైతులకు, పంటలకు వచ్చే నష్టపరిహారాన్ని నివారించేందుకు ఇక్కడి నుండే శాస్త్రవేత్తలుగా ఎదుగుతున్నారని వారు పేర్కొన్నారు. ముఖ్యంగా ఉమ్మడి జిల్లాలో ఈ కళాశాల నందు మంచి విద్య తో పాటు చక్కటి ఫలితాలు కూడా పొందుతున్నారని వారు పేర్కొన్నారు. ఇప్పటికే ఈ ప్రాంతం నందు ప్రొఫెసర్లు ఎంతో రైతులకు అవగాహన కార్యక్రమం ద్వారా పంటలను అధునాతనంగా పండిస్తున్నారని అన్నారు. కాగా ఈ కార్యక్రమం ద్వారా పాఠశాల చెందిన విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి. బిఎస్సి ఉద్యాన కోర్స్ ద్వారా విద్యార్థులు చక్కటి ఎన్నో ప్రాంతాలలో పంట నష్టాన్ని జరగకుండా శాస్త్రవేత్తలుగా పనిచేస్తున్నారని అన్నారు. వ్యవసాయ పంటలకు, ఉద్యాన పంటలకు ఎంతో అనుసంధానంగా విద్యను అభ్యసించి అనంతరం వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్ఏ సదరున్నీసా, డాక్టర్ రూత్, ప్రొఫెసర్ స్వరాజ్యలక్ష్మి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



రైల్వే కోడూరు (సూర్య వాస్తవం): రైల్వే కోడూరు నియోజకవర్గంలోని గోపాలమిత్ర ఉద్యోగస్తులు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కారూపానంద రెడ్డి, నూతనంగా ఎన్నికైన కూటమి జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ను శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారికి శాలువాతో పూల బుకేతో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. తమకు ఉద్యోగ భద్రత లేదంటూ టిడిపి ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డికి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ కు విన్నవిస్తూ,తమకు ఉద్యోగులకు భద్రతను కల్పించాలని వినతి పత్రం అందజేశారు.

# అన్ని పాఠశాలల్లో మిషన్ లైఫ్

**అనంతపురం టౌన్ ( సూర్యవాస్తవం) :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మిషన్ లైఫ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సమగ్ర శిక్ష ప్రాజెక్టు సమన్వయకర్త వైకోం నిదియా దేవి రాప్తాడు జిల్లా పరిషత్ హై స్కూల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో ముచ్చటించారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడం అందుబాటులో ఉన్న మొక్కలకు ఎరువుగా తయారుచేసి వేసే విధానంపై పది ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని కొనసాగించబోమని, మొక్కలు పెంపకాన్ని విరివిగా చేపడతామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. మిషన్ హెల్త్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఈ వేస్ట్ సేకరణపై కార్యక్రమాలు ఎలా నిర్వహించాలో ఉపాధ్యాయులకు అవగాహన కలిగించారు. మిషన్ లైఫ్ రోజు వారి కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించాలని ఇందులో ఎవరికి మినహాయింపు లేదని ఏపీసి పేర్కొన్నారు. అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎకో క్లబ్ ల సహకారంతో కార్యక్రమాలు నిర్వహించాలని ,వాటిని ఎంఈఓ లు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు హై స్కూల్ హెడ్మాస్టర్ నరసింహులు రాప్తాడు ఎంఈఓ మల్లికార్జున సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారులు చంద్రశేఖర్ రెడ్డి, గోపాల్ పాల్గొన్నారు.



# సమర్ధవంతంగా అంగన్వాడీల నిర్వహణ

## ఐసీడీఎస్ పీడీ డాక్టర్ శ్రీదేవి ఆదేశం



**అనంతపురం టౌన్ (సూర్యవాస్తవం) :** అంగన్వాడీ కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా చూసి, సమర్ధవంతంగా పని చేసేలా చూడాలని ఐసీడీఎస్ పీడీ డాక్టర్ బీఎన్ శ్రీదేవి ఆదేశించారు. అనంతపురంలోని ఆ శాఖ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. జిల్లాలోని 11 ప్రాజెక్టుల సీడీపీఓలు హాజరయ్యారు. ప్రధానంగా పది అంశాలపై చర్చించి, సమీక్షించారు. అంగన్వాడీ సెంటర్లు నిర్దేశించిన సమయానికి అంటే ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు తెరచి ఉంచేలా చూడాలని ఆదేశించారు. టీ.హెచ్.ఆర్ పంపిణీలో ఎక్కడ ఏ చిన్న సమస్య కూడా రాకుండా లబ్ధిదారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ప్రీ స్కూల్ క్రమం తప్పకుండా నిర్వహించేలా చూడాలని స్పష్టం చేశారు. పిల్లల బరువులు ప్రతి నెలా 10వ తేదీలోగా తీసి, రికార్డుల్లో నమోదు చేయాలని పేర్కొన్నారు. వరల్డ్ ఎన్విరాన్మెంట్ డే నిర్వహించి డాక్యుమెంటేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. పాలు, గుడ్లు, సంపూర్ణ పోషణ కిట్స్ లబ్ధిదారులకు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని పీడీ శ్రీదేవి ఆదేశించారు. పోషణ ట్రాకర్ లో లబ్ధిదారుల పేర్లు విధిగా నమోదు చేసేలా చూడాలని వివరించారు. అంగన్వాడీ భవన నిర్మాణాలు గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి ప్రాజెక్ట్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ కార్యకర్త, ఆయా పోస్టుల ను గుర్తించి నివేదిక ఇవ్వాలని పీడీ తెలిపారు. కోర్టు పరిధిలో ఉన్న కేసుల విషయంలో ఎప్పటికప్పుడు దృష్టి పెట్టాలని స్పష్టం చేశారు. ఈ విషయంలో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం కనేకల్లు సీడీపీఓకు సీమంతం చేశారు. లి నోడల్ ఆఫీసర్ వనజాక్షి, డీసీపీఓ మంజునాథ, సీనియర్ అసిస్టెంట్ ధనలక్ష్మి, బాబా, అసిస్టెంట్ షాహీనా పాల్గొన్నారు.

# పక్కాల గుట్ట గ్రామస్తులు, మహిళలు త్రాగునీటి సమస్య పరిష్కరించాలి

## పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్‌కు ఫిర్యాదు



**బంగారుపాల్యం సూర్యవాస్తవం :** చిత్తూరు జిల్లా, పూతలపట్టు నియోజకవర్గం పక్కాల గుట్టలో నివసిస్తున్న ప్రజలు పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ దృష్టికి మొట్టమొదటిసారిగా నీటి సమస్యను తీసుకువచ్చారు. ఎమ్మెల్యేగా మొదటిసారి పూతలపట్టుకు వచ్చిన డాక్టర్ కలికిరి మురళీ మోహన్ మండల కేంద్రంలో ప్రజా సమస్యల పైన శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పక్కాల గుట్టలో నివసిస్తున్న ప్రజలు త్రాగునీటి సమస్య గత కొంతకాలంగా ఉందని దీనిపైఅధికారులు పట్టించు కోలేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే మండల అధికారులను పిలిపించి త్రాగునీటి సమస్యను వెంటనే పరి ష్కరించాలని ఆదేశించారు. తాను నియోజకవర్గ ఎమ్మెల్యేనైనా ఎల్లప్పుడు ప్రజల మనిషినని ప్రజలు సమస్యలు ఏవైనా ఉంటే నిర్భయముగా నాకు ఫోన్ ద్వారా సమస్యలు తెలిపితే వెంటనేసమస్యలుపరిష్కరిస్తానని తెలిపారు. నియోజకవర్గంలో ఏ సమస్యలున్నా తన దృష్టికి తేవాలని ఎమ్మెల్యే మురళి మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా మహిళలుఎమ్మెల్యేకి హారతులు పట్టి పూలమాలలతో సత్కరిం చారు. ఈకార్యక్రమంలో పూతలపట్టు మండలతెలుగుదేశంనాయకులు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ ఉచిత అప్డేట్ గడువు పెంపు

**పూతలపట్టు (సూర్య,వాస్తవం):** ఆధార్ కార్డును ఉచితంగా అప్డేట్ చేసుకునే అవకాశం కేంద్ర ప్రభుత్వం మరోసారి కల్పించింది. గతంలో నిర్ణయించిన గడువు నిన్నటితో ముగియగా, ఆ గడువును 2024 సెప్టెంబర్ 14వ తేదీ వరకు పొడిగించారు. దీని కొరకు యూఐడీఏఐ వెబ్సైట్ ను సందర్శించి ఆధార్ ,క్యాప్చా ,ఓటీపీ తో లాగిన్ అవ్వాలి. దీనికి అవసరమైన డాక్యుమెంట్ సమర్పించాలి. ఇంకను అప్డేట్ చేసుకోని వారు ఆధార్ కార్డు అప్డేట్ చేసుకోవాలి. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలకు ఇది చాలా ముఖ్యమైనది.